సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరధం



e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 24 సెప్టెంబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 222

### ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని

# ఇంట్లో కూర్చుంటే కుదరదు!

- టిక్కెట్ల కేటాయింపులో ఎవరికైనా పనితీరే ప్రాతిపదిక
- ఒంటెద్దు పోకడలతో ఏకపక్షంగా వెళ్తే ఉపేక్షించేది లేదు
- సమగ్ర సమాచారంతో లోతుగా చంద్రబాబు సమీక్షలు
- ఇప్పటివరకు 59 మంది ఇంచార్జ్‌లతో ముగిసిన భేటీలు



4

రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీతో చంద్రబాబునాయుడు సమీక్ష

### చట్టాన్ని ధిక్కరించే పోలీసులు

## కోర్టుబోనులో దోషులుగా నిలబడక తప్పదు!

అంకబాబు కేసులో కోర్టు నోటీసులకు డీజీపీ సమాధానం చెప్పాలి

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

4



### జగన్ ప్రభుత్వ ఆర్థిక ఉల్లంఘనలపై...

# విరుచుకుపడిన కాగ్

- ట్రెజరీ రూల్స్ బైపాస్ చేసిన జగన్ ప్రభుత్వ విధానాలు
- నిబంధనలకు విరుద్ధంగా రూ.26,839 కోట్ల దారిమళ్లింపు
- రూ.9,124 కోట్లకు సంబంధించి ఆర్థికశాఖ సమాధానం నిల్
- జీవోలు కూడా లేకుండా రూ.8,891 కోట్లు విడుదల
- స్థానిక సంస్థల నిధుల మళ్లింపు రాజ్యాంగ విరుద్ధం: కాగ్ నివేదిక



5

CAG



4

ప్రశ్నించే గళాలపై

## జగన్‌రెడ్డి ఉక్కుపాదం

-టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



6

వైసిపిని రాష్ట్ర ప్రజలు బంగాళాఖాతంలో కలిపే రోజు దగ్గర్లోనే!

-మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్రకుమార్



7

పోలీసులను చూసి

## జనం అసహ్యించుకుంటున్నారు!

- మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



8

అక్కచెల్లెమ్మలంటూనే

## మహిళలకు అంటకత్తెర!

- మాజీమంత్రి పీతల సుజాత

# మహాపురుషుడి మైలురాళ్లు



## వైద్య విధాన పరిషత్

వైద్యరంగ అభివృద్ధి కోసం
1 మార్చి 1987 న
“వైద్యవిధాన పరిషత్”
స్థాపించారు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

ISB

### ఐయస్‌బి...

దేశంలోనే తొలిసారి అగ్రస్థాయి వ్యాపార వేత్తలు ఏర్పాటు చేసిన ఐయస్‌బి ని 1999లో మన రాష్ట్రానికి తీసుకొచ్చారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



"సంఘం శరణం గచ్ఛామి అన్న బుద్ధ భగవానుని
సూక్తి నుండే తెలుగుదేశం సిద్ధాంతం
'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు' అయ్యింది"



#100YearsOfNTR #NTRLivesOn

# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 19-12-2017
స్థలం : అనంతపురం, బుక్కపట్నం
హామీ : వ్యవసాయ సీజన్ కంటే ముందే ప్రతి రైతుకు రూ.12,500

98

95% హామీల అమలు అంటే ఇదేనా?

## వ్యవసాయ సీజన్‌కు ముందే ప్రతి రైతుకు రూ.12500



మారాల రైతు సభలో వైఎస్ జగన్ వెల్లడి

నేడు

సీజన్ కంటే ముందే ఇస్తానన్న
హామీ అమలు కాలేదు.
రూ.12,500 ఇస్తానని
రూ.6,500 మూడు విడతలలో
- 90 లక్షల మంది రైతులుంటే
సగం మందికే.

# మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

## ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని

# ఇంట్లో కూర్చుంటే కుదరదు!

- ఎన్నికలకు సిద్ధమవుతారా... మరొకర్ని చూసుకోమంటారా?
- ఎవరికైనా టిక్కెట్ల కేటాయింపునకు పనితీరే ప్రాతిపదిక
- ఒంటెద్దు పోకడలతో వెళ్తే ఏకపక్షంగా వెళ్తే ఉపేక్షించేది లేదు
- సమగ్ర సమాచారంతో లోతుగా చంద్రబాబు సమీక్షలు
- ఇప్పటివరకు 59 మంది ఇంచార్జులతో ముగిసిన భేటీలు



పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్పతో...



రాజాం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళితో...

అమరావతి: తెలుగుదేశంపార్టీలో నియోజకవర్గ ఇంచార్జిల పనితీరుపై పార్టీ అధినేత వరుస సమీక్షలు కొనసాగుతు న్నాయి. గతానికి భిన్నంగా నియోజకవర్గ ఇన్‌చార్జిలతో చంద్రబాబునాయుడు ఆయా ప్రాంతా ల్లో నేతల పనితీరుపై లోతైన సమీక్ష నిర్వహిస్తున్నారు. అంతర్గ నివేదికల ఆధారంగా బాగా పనిచేస్తున్న నియోజకవర్గ ఇంచార్జిలను చంద్రబాబు అభినందిస్తు న్నారు. సరైన పనితీరు కనబర్చని వారిని మీరు ఎన్ని కలు సిద్ధమా... లేక ప్రత్యామ్నాయం చూసుకోమం టారా అంటూ కాస్తంత కటువుగానే హెచ్చరిస్తున్నారు. మెంబర్ షిప్ కార్యక్రమం మొదలుకొని... బాదుడే బాదుడు వరకు అన్ని అంశాలపై సమీక్ష చేస్తున్నారు. నేతల పనితీరుపై తనవద్ద ఉన్న సమాచారాన్ని రివ్యూ లలో బయటకు తీసి ఇన్‌చార్జిలతో చర్చిస్తున్నారు. సమగ్రమైన, లోతైన నివేదికలతో నేతలను ప్రశ్నిస్తున్న తీరు కొందరికి ముచ్చెమటలు పోయిస్తోంది. పార్టీ కార్యక్రమాల నిర్వహణతో పాటు స్థానిక సమస్యలు, ప్రత్యర్థి నేతలపై పోరాటాల విషయం లో కూడా ఇంచార్జ్‌లతో సమీక్ష చేస్తు న్నారు. పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ గా లేని వారు పనితీరు మార్చుల కోవాలని సూచిస్తున్నారు. ఇంచార్జిగా ఉన్నవారు నియోజకవర్గంలో అందరి నీ కలుపుకుని వెళ్లాలని... ఏక పక్షం గా ఉంటే ఉపేక్షించేది లేదని కూడా చెబుతున్నారు. గతంలో ఏ ప్రభుత్వం పై లేనంత వ్యతిరేకత జగన్ సర్కారు పై ఉందని... అలా అని ఇంట్లో కూర్చుంటా మంటే కుదరదని నేతలకు తేల్చి చెపుతున్నారు. ఈ సమీక్షలను నేతలు అంతా సీరియస్‌గా తీసుకుని పనితీరు మెరుగుపరు చుకోవాలని... అంతిమంగా టిక్కెట్ల కేటాయింపునకు పనితీరే ప్రామాణికమని గుర్తుపెట్టుకోవాలని సూచిస్తు న్నారు. గత నెలలో ప్రారంభమైన ఈ సమీక్షల్లో ఇప్ప టి వరకు 59 నియోజకవర్గాల నేతలతో ముఖా ముఖి భేటీలు ముగిశాయి. శుక్రవారం రాజమండ్రి సిటీ, పెద్దాపురం,రాజాం నియోజవర్గాల ఇంచార్జిలు ఆది రెడ్డి భవాని, చినరాజప్ప, కోండ్రు మురళిలతో సమీక్ష చేశారు. పనితీరు బాగోలేని నేతలను సున్నితంగా మందలిస్తూనే మంచి పనితీరు కనబర్చిన వారిని

## చట్టాన్ని ధిక్కరించే పోలీసులు కోర్టుబోనులో దోషులుగా నిలబడక తప్పదు!

### అంకబాబు కేసులో కోర్టు నోటీసులకు డీజీపీ సమాధానం చెప్పాలి ◆ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు



అమరావతి: పోలీసులు విధి నిర్వహ ణలో చట్ట ఉల్లంఘన లకు పాల్పడితే కోర్టుల ముందు దోషులుగా నిలబడక తప్పదని తెలుగుదేశం పార్టీ అధి నేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంకబాబు అరెస్టు నేపథ్యంలో నెలకొన్న తాజా పరిణామాలపై ట్విట్టర్‌లో చంద్రబాబు స్పందిస్తూ అక్రమ అరెస్టులపై పోలీసులు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలి. ప్రభుత్వ పెద్దల ప్రాపకం కోసం మీరు చేసే చట్ట ఉల్లంఘనలు మిమ్మల్ని సైతం బోనులో నుంచో పెడతాయి... మీరు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. విజయవాడలో సీనియర్ జర్నలిస్ట్ అంకబాబు అరెస్ట్ అక్రమమని కోర్టు ఆయన రిమాండ్ తిరస్కరించడం పై డిజిపి సమాధానం చెప్పాలన్నారు.

అంకబాబుకు 41 - A Cr.P.C నోటీసు ఇచ్చే విషయంలో పోలీసులు చట్టాన్ని ఫాలో కాలేదని మెజిస్ట్రేట్ కోర్ట్ తేల్చి చెప్పింది. అంతేకాకుండా దీనిపై నాలుగు రోజుల్లో వివరణ ఇవ్వాలని కేసు పెట్టిన సిఐడి పోలీసులకు షో కాజ్ నోటీసులు ఇచ్చింది. అంకబాబుకు నోటీసులు ఎప్పుడు ఎలాంటి పరిస్థితు ల్లో ఇచ్చారు? మీరు నోటీసులు ఇచ్చే ప్రయత్నం చేశారన్న దానికి సాక్ష్యం ఏంటి అని కూడా కోర్టు ప్రశ్నించింది. అక్రమ అరెస్టు లకు సమాధానం చెప్పుకోవాల్సిన స్థితికి ఏపీ పోలీస్ శాఖను తీసుకువచ్చింది ఎవరు? తమ తప్పుడు వైఖరికి సిఐడి సిగ్గు పడాలి. రాష్ట్రంలో చట్ట ఉల్లంఘనలు ఎంత దారుణంగా ఉన్నాయో ఈ ఘటన ద్వారా మరోసారి నిరూపితమైంది. ప్రజలను, రాజకీయ పక్షాలను భయపెట్టేందుకు అధికారం పూర్తిగా దుర్వినియోగం అవుతుంది. రాష్ట్రంలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం నడుస్తుంది అనడానికి ఇంతకంటే ఏం రుజువులు కావాలి? ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న జగన్ దీనికి సమాధానం చెప్పాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు.

## ప్రశ్నించే గళాలపై జగన్ రెడ్డి ఉక్కుపాదం

### తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

అమరావతి: జగన్‌రెడ్డి పాలనలో జర్నలిజానికి సంకెళ్లు వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా చీకటి జీవో తీసు కొచ్చారు. ఇప్పుడు ఏకంగా రాజద్రోహం కేసులు పెట్టి పాత్రికేయులను అరెస్ట్ చేస్తున్నారు. ఇంకెంత కాలం ఈ నిరంకుశత్వం. వాట్సాప్ లో వార్త పోస్ట్ చేశారని సీనియర్ పాత్రికేయులు అంకబాబుని అరెస్ట్ చేయడమే అన్యాయం అనుకుంటే ఇప్పుడు ఆయనకు మద్దతుగా గళంవిప్పిన సాటి జర్నలిస్టు లను వేధించడం ఇంకా దారుణం. అంకబాబు అరెస్ట్ ని, పత్రికా స్వేచ్ఛని హరిస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహా టీవీ ఎండి వంశీతో పాటు పలువురు జర్నలిస్టులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. తక్షణమే అరెస్ట్ చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని లోకేష్ డిమాండ్ చేశారు.

### జగన్ ప్రభుత్వ ఆర్థిక ఉల్లంఘనలపై

# విరుచుకుపడిన కాగ్

- ట్రెజరీ రూల్స్ బైపాస్ చేసిన జగన్ ప్రభుత్వ విధానాలు
- నిబంధనలకు విరుద్ధంగా రూ.26,839 కోట్ల దారిమళ్లింపు
- రూ.9,124 కోట్ల కు సంబంధించి ఆర్థికశాఖ సమాధానం నిల్
- జీవోలు కూడా లేకుండా రూ.8,891 కోట్లు విడుదల
- స్థానిక సంస్థల నిధుల మళ్లింపు రాజ్యాంగ విరుద్ధం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

జగన్ మోహన్‌రెడ్డి శాసనసభలో రాష్ట్ర ఆర్థికస్థితి పై చేసిన ప్రసంగం ఊకదంపుడేనని కాగ్ నివేదికతో తేలిపోయింది. వైసీపీ నేతల అబద్దపు ప్రచారాలను కాగ్ తేటతెల్లం చేసింది. రాష్ట్రం ఆర్థిక ఊబిలో కూరుకుపోతుందని కాగ్ చెప్పకనే చెప్పింది. దేశంలోనే అత్యధిక వృద్ధిరేటు సాధించామని సీఎం చేసిన వ్యాఖ్యలు అవాస్తమని రుజువైంది. గత ఐదేళ్ల కంటే 20-21లో అతి తక్కువ వృద్ధిరేటు సాధించిందని కాగ్ స్పష్టం చేసింది. రెవెన్యూ లోటు రూ.35,541 కోట్లతో ఐదేళ్ల గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇది గత ఏడాదితో పోల్చితే 34.42శాతం పెరిగింది. ద్రవ్యలోటు 39.01 శాతం నుంచి 59.53 శాతానికి చేరుకుంది. అంతేకాకుండా డిసెంబర్ 2020లో ఎఫ్.ఆర్.బి.ఎం చట్టం సవరించి ఆ చట్టం ద్వారా నిర్ధేశించుకున్న లక్ష్యాలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి లేదని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఉల్లంఘనలపై అధ్యయనం చేసినపుడు పలు కీలకాంశాలు బయల్పడ్డాయి. బకాయిల చెల్లించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

### మూలధన వ్యయంలో తప్పుడు లెక్కలు

రాష్ట్రప్రభుత్వం మూలధన వ్యయంగా ఖర్చుచేశామని చెబుతున్న రూ.18,975 కోట్లలో రూ.6,278 కోట్లు రెవెన్యూ వ్యయాన్ని కలిపేసి చూపించారు. ప్రభుత్వ పద్దుల్లో పలు బడ్జేటేతర రుణాలను దాచిపెట్టారు. చేసిన అప్పుల్లో ఎక్కువ శాతం రెవెన్యూ అవసరాలకే ఖర్చు చేశారు. ఆస్తుల కల్పనపై దృష్టిపెట్టలేదు. 20-21 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు 11.06 శాతం మేర పెరిగింది. కేంద్ర నుంచి రూ.5,838 కోట్ల పాక్షిక గ్రాంట్లు, బ్యాక్ టు బ్యాక్ లోనుగా పొందినప్పటికీ మూలధన వ్యయం చేయడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైంది. 2019-20 సంవత్సరంలో పొందిన రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధికి సంబంధించిన రూ.1100 కోట్లు వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారు. ఖర్చుల నియంత్రణ, నిర్వహణలో అనేక లోపాలు ఉన్నాయి. వీటిని పర్యవేక్షించి సరిదిద్దాల్సిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కనీసం వాటి వివరాలను ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కు చెప్పడం లేదంటూ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇది ప్రభుత్వంలోని జవాబుదారీతనంపై ప్రభావం చూపడమే కాక ప్రజాధన వినియోగంపై విధానపరమైన నియంత్రణను బలహీనపరుస్తుంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన కేటాయింపులను మించి ఖర్చు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని కాగ్ హెచ్చరించింది.

### పిడి ఎకౌంట్లలో నిధులు ఏమయ్యాయి?

వ్యక్తిగత ఖాతాలకు నిధులు బదిలీ చేసినట్లు చూపి ఆ ఖాతాల్లో పైసా కూడా ఉంచడం లేదు. సిబ్బంది ఖర్చుల నిమిత్తం కూడా నిధులు లేకపోవడం చూస్తుంటే పద్దులు చాలా అస్పష్టంగా ఉన్నాయి. రూ.48,284.31 కోట్లు ప్రత్యేక బిల్లుల ద్వారా లావాదేవీలు జరిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్రం తన వాటా ఇవ్వకపోవడంతో ఆ పథకాల లక్ష్యాలు బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ట్రెజరీ నియమావళి పాటించకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి రూ.26,839 కోట్లు చెల్లించారు. రూ.9,124 కోట్లకు సంబంధించి ఆర్థిక శాఖ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అసలు ఎటువంటి జీవోలు విడుదల చేయకుండా రూ.8,891 కోట్లు విడుదల చేశారు.

### పంచాయితీల నిధుల దారిమళ్లింపు రాజ్యాంగ విరుద్ధం

పంచాయతీలకు సంబంధించిన 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.854 కోట్లు విద్యుత్ ఛార్జీలు చెల్లించారు. పంచాయతీ సభ్యుల అనుమతి తీసుకోకుండా నేరుగా చెల్లించడం పంచాయతీ రాజ్ సంస్థల న్యాయమైన హక్కులను ఉల్లంఘించడమే. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. పంచాయతీ నిధులు విద్యుత్ బకాయిల కోసం జమచేసుకునే అధికారం ఇంధనశాఖకు ఇవ్వడం స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుంది.

# వైసీపీ పాలనలో గిరిజనులకు అన్యాయం

### దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం

### టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును కలిసిన గిరిజన నేతలు



అమరావతి: వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడున్నరేళ్ల కాలంలో తమకు చాలా అన్యాయం జరిగిందని, గిరిజన వ్యతిరేక విధానాలపై తాము పోరాటాలకు సిద్ధంగా ఉన్నట్లు టీడీపీ గిరిజన విభాగం నేతలు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు వివవరించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గిరిజన నేతలు శుక్రవారం చంద్రబాబును కలిశారు. తమకు జరిగిన అన్యాయంపై దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మైదాన ప్రాంతంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో టీచర్ పోస్టులను గిరిజనులతోనే భర్తీ చెయాలని, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారి మళ్లించకూడదని, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేయాలన్న డిమాండ్లతో తాము పోరాటాలు చేయనున్నట్లు వివరించారు. చంద్రబాబును కలిసిన వారిలో ధారు నాయక్, దొన్ను దొర, మొగిలి కల్లయ్య, కత్తి పద్మ తదితరులు ఉన్నారు.

# వైసిపిని రాష్ట్ర ప్రజలు బంగాళాఖాతంలో కలిపే రోజు దగ్గర్లోనే!

## ముఖ్యమంత్రి పర్యటన అంటే భయపడుతున్న ప్రజలు ◆ మాజీ ఎమ్మెల్యే ధూలిపాళ్ల నరేంద్ర

**అమరావతి:** సహజంగా దొంగలు, బంధిపోట్లు వస్తు న్నారంటే ప్రజలు భయపడతారని, మన రాష్ట్రం లో మాత్రం ముఖ్యమంత్రి పర్యటన అంటేనే ప్రజలు భయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ధూలిపాళ్ల నరేంద్ర చెప్పారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... రాష్ట్రంలోని పరిస్థితుల ను చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నియంతపాలనలో ఉన్నామా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ముఖ్యమంత్రి పర్యటన అంటేనే ఎన్నో ఆంక్షలను ప్రజలు ఎదుర్కోవలసివస్తోంది. ముఖ్యమంత్రి పర్యటనకు బారికేడ్లని ఏర్పా టు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదని పలువురు అంటున్నారు. గతం లో ఎన్నడులేని విధంగా జగన్‌రెడ్డి పర్యటనకు బందోబస్తు ఉంటోంది. భారీ నుంచి అతిభారీగా భారీగా బారిగేడ్లు పెడుతున్నారు. సీఎం పర్యటించే ప్రాంతాల లో దుకాణాలను మూసేస్తున్నారు. బలవంతంగా స్కూళ్ళకు సెలవులు ప్రకటిస్తున్నారు. ఆ స్కూళ్ల బస్సులను తీసుకొని ప్రజలను ముఖ్యమంత్రి కార్యక్రమానికి తరలించడానికి వినియోగిస్తున్నారు.నాగార్జున యూనివర్సిటిలో వైసీపీ ప్లీనరీ సమావేశం పెడితే అనేక బస్సులను ప్రజలను యూని వర్సిటీకి తరలించడానికి వినియోగించారు. దీంతో అనేక మంది ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారు.

### సీఎం పర్యటన అంటే బస్సులు నిలిపివేత

ముఖ్యమంత్రి పర్యటన ఉన్న ప్రాంతాలలో బస్సుల ను నిలిపేస్తారు. ఆర్టీసీ బస్సులను తీసుకొని ప్రభుత్వ ఖర్చుతో వాళ్ల సొంత కార్యక్రమాలకు, మనుషులను తరలిచండానికి వినియోగిస్తున్నారు. ప్రభుత్వం ఏదైనా సెలవు దినం ప్రకటిస్తే మందుల షాపులు పని చేస్తాయి. అటువంటి మందుల షాపులను కూడా జగన్‌రెడ్డి తన పర్యటన కోసం మూసేస్తున్నారు. చెట్లకు వైసీపీ రంగులు వేయడాన్ని ప్రజలు విచిత్రంగా చూస్తున్నారు. జగన్‌రెడ్డిని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు



పెట్టి అరెస్టులు చేస్తున్నారు. కుప్పంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలపై బైండోవర్ కేసులు పెట్టడం దుర్మార్గం. ముఖ్యమంత్రి పర్యటనకు హాజరు కాకపోతే జరిమానాలు విధిస్తామని ప్రజల మీద దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి వెళుతుంటే రాష్ట్రం లో కర్ఫ్యూ వాతావరణం కనపడుతోంది. నాడు కారు లో తిరుపతి వెళుతున్న కుటుంబాన్ని నడిరోడ్డుపై దించేసి ముఖ్యమంత్రి పర్యటనకు కారు కావాలని బలవంతంగా తీసుకెళ్లారు. మరోక కుటుంబంలో వ్యక్తి చనిపోయినందుకు పిండ ప్రదానానికి వెళుతుంటే ముఖ్యమంత్రి వెళుతున్నారు. మీరు వెళ్ళడానికి వీల్లేదని అడ్డుకున్నారు.

### వైజాగ్‌లో పరాకాష్టకు చేరిన అధికార దుర్వినియోగం

వైజాగ్‌లో అధికార దుర్వినియోగం పరాకాష్టకు చేరింది. వైజాగ్‌లో ముఖ్యమంత్రి పర్యటన ఉంటే డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ స్కూళ్ళకు సెలవులు ఇవ్వమని డీఈఓను ఏ విధంగా కోరతారు? స్కూళ్ళకు సెలవులివ్వమని, ఆ బస్సులు వైఎస్సార్ వాహనమిత్ర కోసం ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం తమకు కావాలని ఎలా అడుగుతారు? ఇది అధికార దుర్వినియోగం కాదా?అధికారులకు టార్గెట్లని పెట్టి మరీ వసూళ్ల దందాకు పాల్పడుతున్నారు. అన్నమయ్య ప్రాజెక్టని వరద ముంచెత్తడంతో గేటు కొట్టుకుపోయి అక్కడి పరిసర ప్రాంతాలు అల్లకల్లోల మయ్యాయి. అటువంటి పరిస్థితులలో కూడా కడప జిల్లాలో జగన్‌రెడ్డి పర్యటనకు వెళితే బారిగేడ్లను ఏర్పాటు చేశారు. సీఎం తన సొంత నియోజకవర్గంలో బారిగేడ్లు కట్టుకొని తిరగాల్సిన అవసరమేమొచ్చింది?

ముఖ్యమంత్రి పర్యటన కేవలం ప్రచార ఆర్బాటానికే తప్ప ప్రజల సమస్యలని తీర్చడానికి కాదు. తమ బాధలను చెప్పుకునే అవకాశంకూడా ప్రజలకు కల్పించడంలేదు. ఇవన్నీ చూస్తుంటే ప్రజలలోకి ముఖ్యమంత్రి రావడానికి భయపడుతున్నారని అర్ధమవుతుంది. ముఖ్యమంత్రి తీరులో అభద్రతాభావం,అసహనం కనపడుతోంది.పోలీసులను కాపాలాపెట్టి జనాన్ని సీఎం సభ నుంచి బయటికి వెళ్ళనివ్వకుండా చేస్తు న్నారు. హిట్లర్ వారసరుడెవరంటే జగన్‌రెడ్డి. పగ, విద్వేషం, విధ్వంసాలతో జగన్‌రెడ్డి హిట్లర్‌ని మించిపోయాడు

### బీసీల ఆత్మ బంధువు చంద్రబాబు నాయుడు

జగన్ రెడ్డి తన వర్గం, బలగం ఉన్న చోటనే పోటీ చేశారు తప్ప సామాజిక నేపథ్యం లేదు. బీసీల ఆత్మ బంధువు చంద్రబాబునాయుడు. చంద్రబాబు రాష్ట్రానికి నాయకుడు. ఆయన ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చు. లోకల్, నాన్ లోకల్ అనే ప్రతిపాదన ఎందుకు వస్తుంది? బలం, బలగం ఉన్న చోట పోటీ చేయడం పెద్ద గొప్పా? ఎటువంటి బలం, బలగం లేని చోట చంద్రబాబు పోటీ చేశారు. బీసీల మీద మోసపూరిత ప్రేమను చూపించే జగన్‌రెడ్డి చిత్తూరు జిల్లాలో మంత్రులు ఎవరో చెప్పాలి. జగన్‌రెడ్డి సామాజిక వర్గమైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజారెడ్డికి ఎందుకు కట్టబెట్టారు. మంత్రి పదవులు కట్టబెట్టడానికి బీసీ నాయకులు వారి కంటికి కనిపించలేదా? చిత్తూరు జిల్లాలో బీసీలపై అమితమైన ప్రేమంటే బీసీలకు ఎందుకు పదవిని ఇవ్వలేదు. వైసీపీని బంగాళాఖాతంలో కలిపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ధూలిపాళ్ల నరేంద్ర హెచ్చరించారు.

# చెన్నుపాటి గాంధీని పరామర్శించిన నందమూరి రామకృష్ణ

**హైదరాబాద్:** ఇటీవల విజయవాడలో వైసిపి గూండాల దాడిలో తీవ్రంగా కంటిగాయమై హైదరాబాద్‌లో చికిత్సపొందిన టిడిపి సీనియర్ నేత చెన్నుపాటి గాంధీని ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో పరామర్శించారు. హైదరాబాద్ మణికొండలోని తన సోదరుడు చెన్నుపాటి ప్రసాద్ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీని నందమూరి రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటన జరిగిన తీరు, పోలీసులు వ్యవహరించిన తీరు, కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు, ఆరోగ్య పరిస్థితి గురించి వాకబుచేశారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ చెన్నుపాటి గాంధీ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటినుండి నుండి నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని, గాంధీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడాలే తప్ప, దాడులు దౌర్జన్యం చేయటం మంచిదికాదని హితవు పలికారు. రామకృష్ణ వెంట రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి ఉన్నారు.



# పోలీసులను చూసి జనం అసహ్యించుకుంటున్నారు!

- సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధంగా అంకబాబు అరెస్ట్
- బంగారంతో దొరికిన నీరజారాణిపై చర్యలేవి?
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపాటు

అమరావతి: వైసీపీ పాలనలో పోలీసుల అరాచకాలు, ప్రభుత్వ దాడులు అధికమయ్యాయని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... గతంలో పోలీసులంటే ప్రజలను కాపాడటానికి ఉన్నారని అనుకునే వారు. నేడు పోలీసులు, సీఐడీ అంటే ప్రజలను హింసించడానికి ఉన్నారని ప్రజలు అనుకుంటున్నారు. జగన్‌రెడ్డి హయాంలో రోజుకు ఎన్ని కేసులు నమోదు చేశారు? సీఐడీ, పోలీసులు ఎంత మందిపై కేసులు నమోదు చేశారు? ఎంతమందిని అరెస్టులు చేశారు. ఎంత మంది మీద పీడీ యాక్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, 307 కేసులు పెట్టారనేదానిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రధాన ప్రతిపక్షపార్టీ మీద 90శాతం అక్రమ కేసులుపెట్టారు. నేడు పాత్రికేయులను కూడ వదిలి పెట్టడం లేదు. 73



ఏళ్ల వృద్ధుడు కొల్లు అంకబాబును కూడా వదలకుండా అరెస్టు చేశారు. గన్నవరం విమానాశ్రయంలో ఏపీకి చెందిన ఓ ప్రముఖ ప్రభుత్వ ఉద్యోగి భార్య వద్ద దుబాయ్ నుంచి వచ్చిన బంగారం పట్టుబడిన వార్తను వాట్సాప్‌లో ఫార్వర్డ్ చేశాడని ఆయనను అరెస్టు చేశారు. సుప్రీం కోర్టు తీర్పును సీఐడీ పదేపదే ధిక్కరిస్తోంది. తాజాగా మరోసారి ధిక్కరించింది. సీనియర్ జర్నలిస్టును నిబంధనలకు విరుద్ధంగా అన్యాయంగా అరెస్టు చేశారు. ఏ వ్యక్తినైనా అరెస్టు చేయాలంటే మొదటగా 41ఏ నోటీసు ఇవ్వాలి. సుప్రీం కోర్టు పదే పదే ఈ విషయం చెప్పినా సీఐడీ పెడచెవిన పెడుతోంది. సెప్టెంబరు 10న బంగారం అక్రమంగా తరలిస్తూ డీఆర్ఐకి పట్టుబడ్డ ఉన్నతాధికారి భార్య అనే వార్తను కొల్లు అంకబాబు ఫార్వర్డ్ చేశారు. అదే ఆయన తప్పు అయింది.

## నిజాలను పోస్టు చేస్తే అరెస్టు చేస్తారా?

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ సీఇఓ సతీమణి నీరజారాణి విదేశాలనుంచి బంగారాన్ని అక్రమంగా తీసుకొస్తూ డీఆర్ఐ కు పట్టుబడ్డారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రమంలో ఆవిడని బంగారంతో పట్టుకున్నారు. అధికారులు తదుపరి విచారణకు కస్టమ్సుకు అప్పగించారు. ఈ వార్తను సామాజికి మాధ్యమాలలో షేర్ చేశారు. నిజాలని పోస్ట్ చేస్తే అర్ధరాత్రి దౌర్జన్యంగా అరెస్టు చేస్తారా? ఆడవాళ్ళుని నెట్టేసి దుర్మార్గంగా ప్రవర్తిస్తారా? జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం నిర్వీర్యం అయిపోయింది. బంగారంతో పట్టుబడ్డ వారి గురించి విచారణ జరపాల్సిన ముఖ్యమంత్రి, సామాజిక మాధ్యమాలలో పోస్టుచేసిన వ్యక్తిని అరెస్టు చేయిస్తున్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి జగన్‌రెడ్డి ఒక ఫ్యాక్షనిస్టులా ప్రవర్తిస్తున్నారు. శాసనసభలో కులాల గురించి మాట్లాడే పరిస్థితిని తీసుకొచ్చారు.

## నియంతలా ప్రవర్తిస్తున్న జగన్‌రెడ్డి

ముఖ్యమంత్రి పర్యటనకు వెళుతుంటే ప్రజలను రోడ్లమీదకు రానివ్వకుండా బారికేడ్లు,షాపులని మూసివేయించడం నియంతృత్వ పోకడకు నిదర్శనం. జగన్‌రెడ్డి ఒక నియంతలా ప్రవర్తిస్తున్నారు. జగన్‌రెడ్డి నేతృత్వంలో 90శాతం అక్రమ కేసులు ప్రధాన ప్రతిపక్ష పార్టీ మీద పెట్టారు. అంతే కాకుండా ప్రజాసంఘాల వారిని,సామాన్య ప్రజలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. అంకబాబును అక్రమంగా అరెస్ట్ చేసినందుకు పాత్రికేయులకు క్షమాపణచెప్పాలని సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి డిమాండ్ చేశారు.

# మహిళలను మోసం చేయడంలో దిట్ట జగన్‌రెడ్డి

- ఏపీ మహిళను ప్రపంచ పటంలో చూపిన చంద్రబాబు
- జగన్ వచ్చిన తరువాత పెరిగిన హత్యలు,అత్యాచారాలు
- డ్వాక్రా సాధికార సంఘాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

అమరావతి:మహిళలను మోసం చేయడంలో దిట్ట జగన్‌రెడ్డి అని, ఎన్నికల ముందు మహిళలకు అనేక హామీలు ఇచ్చి, గెలిచిన తరువాత మోసం చేశారని తెలుగుదేశం అంగన్వాడీ-డ్వాక్రా సాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్రకార్యాలయం ఎన్టీఆర్‌భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఆమెమాటలు యథాతథంగా...జగన్‌రెడ్డి కుప్పం వెళ్ళి అక్కడ మరో మోసానికి తెరతీశారు. చేయూత పథకంతో చాలా ఆర్భాటంగా ప్రజలందరికి టోకరా పెట్టి మహిళల్ని మోసం చేశారు. అధికారంలోకి రాకముందు మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తానని చెప్పిన వ్యక్తి జగన్‌రెడ్డి. అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం ఏం చేశారని ప్రతిఒక్కరూ చర్చించుకునే పరిస్థితి ఏర్పడింది. పాదయాత్ర చేస్తూ నా అక్కాచెల్లెమ్మలు అని తలలు నిమురుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వారికి ప్రతినెల రూ.3వేలు పెన్షన్ ఇస్తానని మోసం పూరితమైన మాటలు చెప్పారు. జగన్‌రెడ్డి అంటేనే మోసకారితనానికి ప్రతిరూపం. మాట తప్పడం, మడమ తిప్పడం అతనికి అలవాటు. ఆసరా పథకం ద్వారా రూ.3 వేలు ఇస్తామని, దాని పేరు మార్చి ఆర్థిక సహాయం



అనే పేరుతో కొత్త మోసానికి తెరలేపారు. ప్రతి నెల రూ.3పెన్షన్ ఇస్తే ప్రతి మహిళకు అయిదేళ్లకు రూ.1.8 లక్షలు ఇవ్వాలి. దానిని రూ.75వేలకు కుదించారు. ఇది మహిళల్ని మోసం చేసినట్టు కాదా? మీరా మహిళా సంక్షేమం గురించి మాట్లాడేది?

## ఏపీ మహిళను ప్రపంచ పటంలో చూపిన చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ మహిళల్ని ప్రపంచ చిత్రం పటంలో చూపించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల్ని, ఎవరిని ఉద్ధరించారు?. ఆర్థిక స్థోమత లేని కోటి మంది మహిళలకు పసుపు, కుంకుమ పేరుతో రూ27వేల కోట్లు ఆర్థిక సహాయం చంద్రబాబు చేశారు. నేడు ఆ పథకాన్ని కుదించి చేయూత అని కొత్త పేరు చెప్పుకుంటున్నారు. నాడు చంద్రబాబు సున్నా వడ్డీకే రూ.5 లక్షల వరకు డ్వాక్రా మహిళలకు రుణాలు ఇస్తే, అధికారంలోకి వస్తే రూ.10 లక్షల వరకు పెంచుతామని జగన్‌రెడ్డి మాయమాటలు చెప్పారు. నేడు రూ.5 నుంచి రూ.3లక్షలకు కుదించారు. నాడు డ్వాక్రాలో ఉన్న ప్రతిమహిళ రూ.50వేల లబ్ది పొందింతే నేడు జగన్‌రెడ్డి నేతృత్వంలో రూ.30వేలకు మించి తీసుకొనే పరిస్థితి లేదు. ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇవ్వడం జగన్‌రెడ్డికి మాత్రమే సాధ్యం. అమ్మఒడి రూ.15వేలు ఇస్తామనిచెప్పి, విడతలు కుదించుకుంటూ నేడు రూ.13వేలు ఇస్తున్నారు. రాష్ట్రంలో రూ.13వేలు అమ్మఒడి ఇచ్చి రూ.70వేల కోట్లు నాన్న బుడ్డి ద్వారా లాక్కుంటున్నారు. పేద బడుగు, బలహీన వర్గాలు నాశిరకం మద్యం తాగి రోడ్డున పడుతున్నారు. ఆ పాపం మీది కాదా?.మీరా మహిళా పక్షపాతి?. మీరా మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసేది?

## జగన్ వచ్చిన తరువాత పెరిగిన హత్యలు, అత్యాచారాలు

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత హత్యలు, అత్యాచారాలు అనేకం జరుగుతున్నాయి. నేషనల్ క్రైం రిపోర్టు ప్రకారం హత్యలు, అత్యాచారా లలో ఏపీ మొదటి స్థానంలో ఉందంటే ఇంతకన్నా సిగ్గు మాలిని చర్య ఇంకోటి ఉందా జగన్‌రెడ్డి?. తెలుగింటి ఆడపడుచులకు అన్న ఎన్టీఆర్ ఆస్తి హక్కు ఇచ్చారు. నేడు ఆస్తి కోసం సొంత చెల్లెలిని బయటకు గెంటేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. ఎన్నికలు జరిగే వరకు వాడుకొని అధికారంలోకి రాగానే సొంత తల్లిని, చెల్లిని ఏ విధంగా గెంటేశారో ప్రతిఒక్కరు గమనిస్తున్నారు. సాక్షాత్తు జగన్ సొంత చిన్నాన్న కూతురు సునీత రాష్ట్రంలో రక్షణ

# అక్క చెల్లెమ్మలంటూనే మహిళలకు అంటకత్తెర!

## 45 ఏళ్ళు దాటిన మహిళకు రూ.3వేలు పెన్షన్ ఇవ్వకుండా మోసం

## ప్రతి విషయంలో మహిళలను మోసం చేసి జగన్‌రెడ్డి ◆ మాజీ మంత్రి పీతల సుజాత

అమరావతి: రాష్ట్రంలో కోటి 20లక్షల మంది డ్వాక్రా మహిళల్లో 25లక్షల మంది మాత్రమే 'చేయూత' పథకం వర్తింపజేసి, మిగిలిన వారిని జగన్‌రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి పీతల సుజాత మండపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... 45 ఏళ్ళు దాటిన ప్రతి మహిళకు రూ.3వేలు పెన్షన్ ఇస్తానని గొప్పలు చెప్పి జగన్‌రెడ్డి ఇవ్వకుండా మోసం చేశారు. మూడున్నరేళ్ళలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు నష్టపోయిన దాన్ని వడ్డీతో సహా చెల్లించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. డ్వాక్రా మహిళలకు చేయూత ద్వారా ఎంతో మేలు చేసినట్లు కుప్పం సభలో జగన్‌రెడ్డి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. జగన్‌రెడ్డి ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు.ఆ తరువాత మాట తప్పి మడమ తిప్పారు. "ఒక్క సంవత్సరం ఓపిక పట్టండి అక్క చెల్లెమ్మలూ వచ్చేది మనప్రభుత్వమే. బడుగువర్గాల వారికి పించన్లు ఇస్తాం" అని జగన్ చెప్పి మోసం చేశారు. చేయూత పథకం ద్వారా 26 లక్షల మంది మహిళలకు మాత్రమే రూ.75 వేలు ఇస్తున్నారు. ప్రతి మహిళకు లక్షా 5 వేలు ఎగనామం పెట్టారు. మహిళా సంక్షేమం, మహిళలను ఉద్ధరించడం అంటే ఇదేనా?



### డ్వాక్రా విత్తనం వేసి మహావృక్షం చేసిన చంద్రబాబు

చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసి మహావృక్షంలా చేశారు. డ్వాక్రా గ్రూపులలోని మహిళలకు బ్యాంకు పొదుపుల గురించి ట్రైనింగ్ ఇచ్చారు. తయారు వారు తయారు చేసిన ఉత్పత్తులను విదేశాలలో అమ్ముకొనే విధానాన్ని నేర్పించారు.వాళ్లకు ఆంగ్ల భాష కూడ నేర్పించి మహిళలను ఆర్థికంగా, విద్యా పరంగా, రాజకీయ పరంగా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దారు. వాళ్ల కాళ్ళ మీద వాళ్లు నిలబడే విధంగా చేశారు. నాడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కూడా ప్రతి ఒక్క మహిళను కోటీశ్వరాలిగా చేస్తానని మాట ఇచ్చి మడమ తిప్పారు. నేడు జగన్‌రెడ్డి వచ్చి మహిళలను ఉద్ధరిస్తామని మాయ మాటలు చెప్పి మరింతగా మోసం చేశారు. ప్రతి విషయంలోనూ మహిళలను మోసం చేశారు. మద్యపాన నిషేధం చేస్తామని మహిళల్ని మోసం చేశారు. నాసిరకం మద్యాన్ని తయారు చేయించి ప్రతి అక్కా, చెల్లెమ్మల మాంగల్యాన్ని తెంచుతున్నారు. అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మహిళలు తమ కుటుంబ భారాన్ని మోయలేక ఇబ్బందులు పడుతున్నారు. చేస్తున్న వాటికి సిగ్గు పడకుండా మహిళా సంక్షేమప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు ఎప్పు డెప్పుడు జగన్‌రెడ్డిని గద్దె దించుదామా అని ఎదురు చూస్తున్నారు. 40నుంచి 60 సంవత్సరాల వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు చేయూత ఇస్తామని చెప్పి లబ్ధిదారులసంఖ్య తగ్గించుకుంటూ పోతున్నారు.

### మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన టీడీపీ

ఎన్టీఆర్ పార్టీ స్థాపించినప్పటి నుంచి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. మహిళా పక్షపాతిగా వాళ్ల కుంటుంబాలలో సంతోషం నింపే విధంగా వ్యవహరించారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు టీడీపీ మహిళలకు ఎంతో మేలు చేసింది. చంద్రబాబు ప్రతిమహిళకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పసుపు-కుంకుమ పథకం ద్వారా రూ.10వేలు అందజేశారు. వైసీపీ ప్రభుత్వం ఒక ఊరిలో 100 మంది ఉంటే 20మందికి మాత్రమే చేయూత ఇచ్చింది. మిగతా 80 మంది పరిస్థితి ఏంటి? మీకు ఓటు వేసిన పాపానికి సంక్షేమ ఫలాలు పొందడానికి వీలు లేదా? లక్షకు మించి మహిళలు కిరణా దుకాణాలు పెట్టుకున్నారని, వాళ్ళకు హిందూస్తాన్ లివర్, పీఅండ్ జీ, రిలయన్స్ వంటి సంస్థలతో అనుసంధానం చేశామని గొప్పలు చెబుతున్నారు. అదే నిజమైతే ఆలబ్ధిదారుల పేర్లు ఆన్ లైన్ వెబ్‌సైట్‌లలో పెట్టండి. రాజకీయ కక్షసాధింపు చర్యగా మాత్రమే అమూల్ డైరీని తీసుకొచ్చారు, మహిళల కోసం కాదు. మీ కమీషన్ల కక్కుర్తి కోసం ఎప్పటి నుంచో ఉన్న ప్రైవేటు సహకార డైరీలని తొక్కేయాలనే ఉద్దేశంతో అమూల్ ని తీసుకువచ్చారు. మేం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం లేదు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని 45-60 సంవత్సరాల ప్రతి మహిళకు రూ.3వేలు పెన్షన్ ఇవ్వాలని పీతల సుజాత డిమాండ్ చేశారు.

# పెళ్లి కానుక పథకానికి విద్యార్హత అన్యాయం

- ◆ మంత్రి పదవికి విద్యార్హత ఉందా?
- ◆ బీసీ ఫెడరేషన్ రుణాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- ◆ ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కృష్ణమ్మ

అమరావతి: ఏ విద్యార్హత లేకుండా మంత్రి పదవి ఇస్తున్నార, పెళ్లి కానుక పథకానికి విద్యార్హతలా? ఇది అన్యాయం అని ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కృష్ణమ్మ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... 8, 10 తరగతులు చదివినవారికి మంత్రి పదవులు ఇస్తున్నారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు సామాన్యులకు 10వ తరగతి అర్హత కావాలనడం అన్యాయం. పెళ్ళికానుక పథకానికి అమ్మాయి, అబ్బాయి ఇరువురూ ఖచ్చితంగా టెన్త్ ఉత్తీర్ణులై ఉండాలనడం సమంజసంకాదు. రూ.10 వేలు ఆదాయం మించకూడదని నిబంధనలు పెట్టడం మరీ అన్యాయం. రాజకీయ నాయకుడు కావాలంటే ఏ విద్యార్హత అవసరంలేదు. సామాన్యుడు ప్రభుత్వ పథకాలు పొందాలంటే మాత్రం విద్యార్హతలు కావాలి. చంద్రబాబు మహిళల్ని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకున్నారు. రాష్ట్ర మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించారు. గతంలో మహిళలు ఆర్థికపరంగా భర్త, అత్తా, మామలపై ఆధారపడేవారు. భర్తలకు ఆర్థిక సహాయం చేసే స్థాయికి మహిళల్ని తీసుకెళ్లారు. రేషన్ కార్డులు మహిళల పేర్లమీదే ఉండాలని మార్పు చేసింది చంద్రబాబే .



### మహిళలకు గుర్తింపు తెచ్చిన చంద్రబాబు

డ్వాక్రా గ్రూపులను తయారుచేసి ఏపీ మహిళలకు గుర్తింపు తెచ్చారు. జగన్‌రెడ్డి పాదయాత్రలో మహిళలందరి తలపైన చేతులు పెడుతూ సున్నావడ్డీకే రుణాలందిస్తానని చెప్పి మోసం చేశారు. 45 సంవత్సరాలకే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్ ఇస్తామని చెప్పి తుంగలో తొక్కారు. రాష్ట్ర మహిళలకు జగన్ ఎన్నికలకు ముందు అనేక హామీలిచ్చి మాట తప్పి మడమ తిప్పారు. బీసీ ఫెడరేషన్ ద్వారా ఎంతమందికి రుణాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని కృష్ణమ్మ డిమాండ్ చేశారు.

# సీనియర్ జర్నలిస్టు అంకబాబుకు బెయిల్

**గుంటూరు/విజయవాడ:** వాట్సప్ గ్రూప్‌లో ప్రభుత్వ వ్యతిరేక పోస్టింగ్ షేర్ చేశారని అంకబాబు అరెస్టు. సీనియర్? జర్నలిస్ట్? అంకబాబుకు గుంటూరు సీఐడీ కోర్టులో ఊరట లభించింది. గురువారం విజయవాడలో అంకబాబును అరెస్టు చేసిన సీఐడీ పోలీసులు ఈరోజు కోర్టులో హాజరు పరిచారు. అంకబాబును రిమాండ్‌కు తరలించాలని సీఐడీ న్యాయవాదుల వాదనలు వినిపించగా.. రిమాండ్ రిపోర్ట్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. సీనియర్ జర్నలిస్ట్ అంకబాబుకు రూ.25 వేల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చారు. విచారణ సందర్భంగా 41-ఎ నోటీసులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు చెప్పడంపై సీఐడీ అధికారులపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐడీ పోలీసులకు షోకాజ్ నోటీసులిచ్చి.. 4 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం అంకబాబుతో తెదేపా అధినేత చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. అరెస్టులతో కట్టడి చేస్తారా: జనసేన అధినేత పవన్?... సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబుని అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ ధోరణిని వెల్లడిస్తుందని.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. సీఐడీ అధికారులు సుప్రీం మార్గదర్శకాలు పాటించలేదన్నారు. జర్నలిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకోవటం నిరంకుశత్వానికి పరాకాష్టగా అభివర్ణించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వం వైఫల్యాలను. పాత్రికేయులు ప్రజలకు తెలియజేయడం. పాలకులకు రుచించడం లేదన్నారు.

గౌరవ న్యాయమూర్తులను కించపరచినవారిని ఎందుకు అరెస్టు చేయలేదని ఎద్దేవా చేశారు. ఆయన ఇచ్చిన సమాచారం ప్రభుత్వాన్ని ఉలిక్కి పాటుకు



గురిచేసిందంటే వాస్తవాలు దాగి ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు.

### అసలు ఏమి జరిగింది...

సామాజిక మాధ్యమాల్లో పోస్టు ఫార్వర్డ్ చేశారంటూ 73 ఏళ్ల వృద్ధుడైన సీనియర్ జర్నలిస్టు కొల్లు అంక బాబును సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ ప్రకాశం రోడ్డులోని అంకబాబు నివాసానికి గురువారం సాయంత్రం 6.30 గంటల సమయంలో సివిల్ డ్రెస్‌లో ఉన్న 8మంది సీఐడీ అధికారులు వెళ్లారు. వారిలో ఒక మహిళ ఉన్నారు. తాము సీఐడీ అధికారులమని, తమ వెంట రావాలని కోరారు. అంకబాబు సతీమణి ఎక్కడికి తీసుకెళ్తున్నారని వారిని ప్రశ్నించగా.. తాము సీఐడీ అధికారులమని, గన్నవరం విమానా శ్రయంలో ఇటీవల వెలుగుచూసిన బంగారం స్మగ్లింగ్‌కు సీఎంవోలోని ఓ కీలక అధికారికి సంబంధం ఉన్నట్లు అంకబాబు వాట్సప్‌లో పోస్టులు ఫార్వర్డ్ చేశారని, వాటిపై ప్రశ్నించేందుకు తీసుకెళ్తున్నామని సమాధానమిచ్చి నట్లు తెలిసింది. ఓ అరగంట పాటు ప్రశ్నించి పంపించేస్తామంటూ అంకబాబును బలవంతంగా తీసుకెళ్లారు. ఎలాంటి ముందస్తు నోటీసులు, సమాచారం ఇవ్వకుండానే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. రాత్రి 9.30 గంటల సమయంలో గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించి అక్కడే ఉంచారు. అయితే గురువారం రాత్రి 11.30 గంటల వరకూ అంకబాబును అదుపులోకి తీసుకున్న ట్లుగానీ, అరెస్టు చేసినట్లుగానీ సీఐడీ ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు రావిపాటి సాయికృష్ణ, తెదేపా కార్యకర్తలు సీఐడీ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. పోలీసులు వారిని బలవంతంగా అక్కడి నుంచి పంపేశారు.

### బలవంతంగా తీసుకెళ్లారని భార్య ఫిర్యాదు

సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించి తన భర్తను సీఐడీ పోలీసులు అరెస్టు చేశారంటూ అంకబాబు భార్య విజయ రాత్రి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, డీజీపీ రాజేంద్రనాథరెడ్డిలకు లేఖ రాశారు. 'అరెస్టు మెమో ఇవ్వకుండానే నా భర్తను తీసుకెళ్లారు. ఆయన గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. నా భర్తను వెంటనే విడుదల చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి' అని కోరారు. సూర్యారావుపేట పోలీసుస్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు.

### సీఐడీ పోలీసులకు షోకాజ్ నోటీస్‌లు

సీనియర్ జర్నలిస్ట్ అంకబాబు కేసులో సీఐడీ తీరును మెజిస్ట్రేట్ ఆక్షేపించారు. 41 నోటీస్ ఇవ్వాల్సిన కేసులో రిమాండ్ ఎందుకు చేశారని న్యాయమూర్తి ప్రశ్నించారు. 4 రోజుల్లో సీఐడీ పోలీసులు కోర్టుకు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే అంక బాబును విడుదల చేయాలని జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు.



Office of the Spl.Judl.Magistrate of First Class
for Proh. & Excise, Guntur.dt. 23-09-2022

SHOW CAUSE NOTICE

I am to state that you have produced the accused in Crime No.61/2022 u/s.153(A), 505(2) r/w.120(B) IPC of CID P.S. A.P Mangalagiri before this Court on 23.09.2022 at about 4.50 PM and this Court perused the remand report and connected documents pertaining to the above crime and found that you have not followed the procedure for issuing notice to the accused u/s.41-A Cr.P.C.

Hence, You are hereby directed to call for explanation, 1) when you have issued 41-A Cr.P.C notice to the accused and on what circumstances 2) What is the proof that you tried to issue 41-A Cr.P.C notice to the accused and 3) why you have not explained the manner of trying to issue 41-A Cr.P.C notice to the accused and the manner of refusal by the accused, within four days from this day

SPL.JUDL.MAGISTRATE OF FIRST CLASS
FOR PROH. & EXCISE, GUNTUR
FAC.VI ADDL.JUDL.MAGISTRATE OF FIRST CLASS,
GUNTUR

## కుప్పం తెదేపా నాయకులకు హైకోర్టులో ఊరట

- ఎనిమిది మందికి హైకోర్టు బెయిల్ మంజూరు
- రూ.25 వేల బాండ్, ఇద్దరు పూచీకత్తు సమర్పించాలని ఆదేశం

అమరావతి(హైకోర్టు): కుప్పం తెదేపా నేతలకు హైకోర్టులో ఊరట లభించింది. మాజీ ఎమ్మెల్సీ జి. శ్రీనివాసులు,మాజీ జడ్పీటీసీ ఎస్.రాజ్‌కుమార్, మునిస్వామిలతో పాటు మరో ఐదుగురికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 25వేల రూపాయల బాండ్, ఇద్దరు పూచీకత్తులను సమర్పించాలని ఆదేశించింది. తెదేపా అధినేత చంద్రబాబు కుప్పం పర్యటన సందర్భంగా జరిగిన ఘర్షణలో తెదేపా నేతలపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. కొందరిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం చిత్తూరు జైలులో తెదేపా నేతలు ఉన్నారు.ఈ కేసులో బెయిల్ కోరుతూ మాజీ ఎమ్మెల్సీ, మాజీ జడ్పీటీసీలతో పాటు మరికొందరు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలుచేశారు. పిటిషన్‌పై విచారించిన ధర్మాసనం.. బెయిల్‌మంజూరు చేసింది.

## ఎమ్మెల్సీ అనంతబాబు రిమాండ్ మరో 14 రోజులు పొడిగింపు

రాజమహేంద్రవరం/కాకినాడ: కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడుగా వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం రిమాండ్‌ను మరో 14 రోజులు పొడిగించింది. అక్టోబరు 7వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దళిత యువకుడు, డ్రైవర్? సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం రిమాండ్‌ను మరో 14 రోజులు పొడిగించింది. రిమాండ్ గడువు ముగియడంతో జైలు నుంచి పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరిచారు. అక్టోబరు 7వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దళిత యువకుడు, కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబు ప్రధాన నిందితుడుగా మే 23 నుంచి రిమాండ్‌లో ఉన్నాడు.

# గుడివాడ నియోజకవర్గానికి చేరిన మహా పాదయాత్ర!

- ఎగరేసి నరుకుతామని కొడాలి నాని అనుచరుల బెదిరింపు
- రాజధాని రైతుల మొక్కవోని ధైర్యం... చెదరని సంకల్పం..!




గుడివాడ: ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం పోరుబాట పట్టిన అమరావతి రైతులకు పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అపూర్వ ఆదరణ లభిస్తోంది. పెదన ప్రజలు...'జై అమరావతి' అంటూ నినదించగా.. గుడివాడ నియోజకవర్గ వాసులు 'మీ వెంటే మేముంటూ' ఘనస్వాగతం పలికారు. రెచ్చగొట్టే బ్యానర్లు, కవ్వింపు చర్యలకు ఏ మాత్రం వెరవక ముందుకు సాగుతున్న అన్నదాతలకు స్థానికులు ముక్త కంఠంతో సంఘీభావం తెలిపారు. అడుగడుగునా అవమానాలు, అవహేళనలు ఎదురైనా.. అడుగు ముందుకు వేసేందుకు ఆరోగ్యం సహకరించకున్నా రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా అన్నదాతలు చెదరని సంకల్పంతో పాదయాత్ర కొనసాగిస్తున్నారు. రాజధాని రైతుల మహాపాదయాత్ర 12వరోజు ఉదయం మచిలీపట్నం నియోజకవర్గం అరిశేపల్లి నుంచి ప్రారంభమైంది. హుస్సేన్‌పాలెం మీదుగా పెదనలోకి ప్రవేశించింది. రైతులకు స్థానికులు, మహిళలు పూలు, హారతులతో స్వాగతం పలికారు. 'మా ఊరు పెదన-మా రాజధాని అమరావతి' అంటూ నినాదాలు చేశారు. పరిసర గ్రామాల ప్రజలు ఆకుపచ్చ జెండాలు చేతపట్టి రైతులకు మద్దతుగా భారీ ర్యాలీ చేపట్టారు. గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలం రెడ్డిపాలెం వద్ద "తాము ఎవరి జోలికీ వెళ్లం.. తమ జోలికి ఎవరైనా వస్తే ఎగరేసి నరుకుతాం" అంటూ వైకాపా నేతలు ఏర్పాటు చేసిన బ్యానర్లు కలకలం రేపాయి. రైతులకు మద్దతుగా తెదేపా నేతలు రావి వెంకటేశ్వరరావు, పిన్నమనేని వెంకటేశ్వరరావు కార్యకర్తలతో అక్కడికి తరలిరావడంతో... పోలీసులే ఆ బ్యానర్లను తొలగించారు. గుడివాడ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన ప్రజలు, తెదేపా, భాజపా, జనసేన, వామపక్షాలు అన్నదాతలకు ఘన స్వాగతం పలికారు. ఎడ్లబండ్ల ర్యాలీతో స్థానిక రైతులు మద్దతు తెలిపారు. జై అమరావతి నినాదాలతో గుడివాడ నియోజకవర్గ పల్లెలు మార్మోగాయి. వైకాపా నాయకులు, శ్రేణులు కావాలనే పాదయాత్రపై విషప్రచారం చేస్తున్నారని అమరావతి ఐకాస నేతలు మండిపడ్డారు. ఎంతగా రెచ్చగొట్టినా... మా పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. "వైకాపా నాయకులు, శ్రేణులు కావాలనే పాదయాత్రపై విషప్రచారం చేస్తున్నారు.

ఎంతగా రెచ్చగొట్టినా... మా పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేస్తాం" అని అమరావతి ఐకాస నేతలు పేర్కొన్నారు. వడ్లమన్నాడు వద్ద భోజన విరామం తీసుకున్న రైతులు.. అక్కడనుంచి వేమవరం గ్రామం చేరుకున్నారు. స్థానిక కొండలమ్మ గుడి వద్ద పూజలు నిర్వహించారు. కవతవరంలో 12 రోజు పాదయాత్ర ముగిసింది.











# అమెరికాలో ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు

| ఉద్యోగం | పోస్టులు | అర్హతలు | సబ్జెక్ట్ |
|---|---|---|---|
| టీచర్ | 50 | B.Ed చదివి ఉపాధ్యాయునిగా 5సం॥ ఉద్యోగ అనుభవం | మ్యాథ్స్ & సైన్స్ |
| టీచర్ ట్రైనీ | 100 | B.Ed చదువుతున్న వారు.<br>B.Ed చదివి 1 సం॥లోపు వారు. | ఏదైనా |
| టీచర్ అసిస్టెంట్ | 100 | ఉపాధ్యాయునిగా 5సం॥ ఉద్యోగ అనుభవం | ఏదైనా |

గమనిక: కమ్యూనికేషన్ స్కిల్స్. పాస్‌పోర్ట్ పూర్తి అయ్యే గడువు తేదీ కనీసం 12 నెలలు ఉండాలి

TDP Empowerment Centre - అవసరమైన వారికి కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ



CADRE WELFARE 2.0

ఆసక్తిగలవారు వారి వివరములను +91 89506 74837, 94943 83663 లకు వాట్సప్ పంపండి

Helpline +91 89506 74837

Email Info@nritdp.Com

Website www.nritdp.Com



NTR TRUST
WE WORK THE TALK!



# NTR JUNIOR & DEGREE COLLEGE FOR WOMEN




NTR Degree College now welcomes BBA aspirants into its campus. Spread across 12 acres in the abundance of nature abutting Himayat sagar lake, we provide the students with a holistic development, best internship programmes and assured placements.

**For more details please log on to www.ntrtrust.org or contact us on 7660002627/28**

Chilukur Balaji Temple Road,
Himayat Nagar Village,
Moinabad Mandal, Gandipet,
Hyderabad, R.R. Dist,
Telangana 500075

# కేరళలో పీఎఫ్ఐ బీభత్సం

జాతీయం
NATIONAL NEWS



- ◆నేతల అరెస్టుకు నిరసనగా 12 గంటల బంద్
- ◆51 కేఎస్ఆర్టీసీ బస్సులు ధ్వంసం, పోలీసులపై రాళ్లు
- ◆పీఎఫ్ఐపై నిషేధానికి కర్ణాటక యోచన
- ◆నిషేధించమని కేంద్రాన్ని కోరుతున్న అసోం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ), ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గురువాం ఏక కాలంలో దాడులు నిర్వహించి ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇస్తున్నారన్న ఆరోపణలపై 110 మంది పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పీఎఫ్ఐ) నేతలను, కార్యకర్తలను అరెస్టు చేయడంతో అందుకు నిరసనగా ఆ పార్టీ బలంగా ఉన్న కేరళలో శుక్రవారం 12 గంటల బంద్‌కు పిలుపు ఇచ్చారు. కొన్ని రాష్ట్రాల్లో పీఎఫ్ఐ నేతల అరెస్టులకు ఆ పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు. బంద్ సందర్భంగా కేరళలోని వివిధ నగరాలలో ఆందోళనకారులు రోడ్లపైకి బస్సులు ధ్వంసంచేశారు. దుకాణాలు, వాహనాలపై రాళ్లు రువ్వారు. పోలీసులపై కూడా దాడులు చేశారు.

పలువురు పౌరులు, పిల్లలు, పోలీసులు గాయపడ్డారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు 500 మందిని అరెస్టు చేశారు. అయినా ఫలితంలేదు. పీఎఫ్ఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నానా బీభత్సం సృష్టించారు. దాడుల్లో 51 కేఎస్ఆర్టీసీ బస్సులను ధ్వంసం చేసినట్లు రవాణా శాఖా మంత్రి ఆంటీన్ రాజు చెప్పారు. 11 మంది ప్రయాణికులు గాయపడినట్లు తెలిపారు. కేరళ వ్యాప్తంగా ఈ ఘటనలకు సంబంధించి పోలీసులు 157 కేసులు నమోదు చేశారు.

### పీఎఫ్ఐపై కేరళ హైకోర్టు ఆగ్రహం

దాడుల నేపథ్యంలో కేరళ హైకోర్టు శుక్రవారం ఉదయం స్వీయ విచారణ జరిపింది. పీఎఫ్ఐపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అనుమతి లేకుండా బంద్‌లకు ఎవరూ పిలుపు ఇవ్వకూడదని స్పష్టం చేసింది. అనుమతి లేకుండా బంద్ చేయాలని ఎవరూ పిలుపు ఇవ్వకూడదని తెలిపింది. బంద్‌కు మద్దతు ఇవ్వకూడదని నిర్ణయించుకున్న

ప్రజలకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కాగా, పీఎఫ్ఐపై నిషేధం విధించే ప్రక్రియ ప్రారంభమైందని కర్ణాటక హోం మంత్రి అరగ జ్ఞానేంద్ర చెప్పారు. ఎన్ఐఏ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించి గురువారం ఏడుగురు పీఎఫ్ఐ నేతలను అరెస్టు చేశారని, విచారించేందుకు 15 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ పిఎఫ్ఐని నిషేధించాలని రాష్ట్రం నిరంతరం కేంద్రాన్ని కోరుతోందని శుక్రవారం చెప్పారు.

### అత్యాచారానికి పాల్పడితే

## ఇక ముందస్తు బెయిల్ లభించదు

### ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో కీలక బిల్లు ఆమోదం

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో మహిళలు, చ బాలలపై అత్యాచారాలకు పాల్పడే వారికి ఇకముందు ముందస్తు బెయిల్ అభించదు. ఈ మేరకు చట్టంలో సవరణలు చేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (ఉత్తరప్రదేశ్ సవరణ) బిల్లు 2022ను యూపీ అసెంబ్లీ ఆమోదించింది.

ఈ బిల్లు ప్రకారం అత్యాచారాలకు పాల్పడే వారిపై పోక్సో చట్టం క్రింద కేసులు నమోదు చేస్తారు. దీంతో మహిళలు, బాలికలపై అత్యాచారాలు తగ్గుతాయని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం భావిస్తోంది. యూపీ మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా గురువారం ఈ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం బిల్లు శుక్రవారం ఆమోదం పొందింది.

ఎన్ని జాగ్రత్తలు రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు తగ్గడంలేదు. దీంతో చట్టాలను మరింత కఠినంగా అమలు చేయాలని యూపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందిద. ఈ సవరణ బిల్లుతో మహిళలపై జరిగే అఘాయిత్యాలు కొంత మేర తగ్గుగాయని భావిస్తున్నారు.

# యడియూరప్పకు సుప్రీం కోర్టులో భారీ ఊరట!

బెంగళూరు: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్పకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ముడుపులకు సంబంధించి ఎదుర్కొంటున్న కేసులో ఆయనపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేసించింది. యడి యూరప్పపై నమోదైన భూ కేటాయింపుల కేసు ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసేందుకు కర్ణాటక హైకోర్టునిరాక రించింది. దాంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2006-07లో కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భారీ స్థాయిలో ప్రభుత్వ భూమిని అక్రమంగా పారిశ్రామికవేత్తలకు కేటాయించినట్లు యడియూరప్పపై అభియోగాలు నమోదయ్యాయి. ఆయనపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని యడియూరప్ప కర్ణాటక హైకోర్టును ఆశ్రయిం చారు. కేసును విచారించిన హైకోర్టు దర్యాప్తులో జాప్యంపై పోలీసులను మందలించింది.

యడియూరప్పపై 2013లో ఓ పోలీసు ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్క్ ను అభివృద్ధి చేయాలని కర్ణాటక ప్రభుత్వం బెలందూర్, దేవరబీసనహళ్లి, ఇతర ప్రాంతాల్లో 400కు పైగా ఎకరాల భూమిని సేకరించిందని, కానీ యడియూరప్ప కొంత భూమిని ప్రైవేటు యజమాను లకు అప్పగించారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అయితే, కర్ణాటక లోకాయుక్త మాత్రం యడియూర ప్పకు లంచం



చెల్లించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని, ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసేందుకు ఎలాంటి మెటీరియల్ లేదని స్పష్టం చేసింది. ఈ నివేదికను ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. దీంతో యడియూరప్ప హైకోర్టును ఆశ్రయించి ఈ కేసును రద్దు చేయాలని కోరారు. ఆ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది.

# అంతర్జాతీయం

## INTERNATIONAL NEWS

# ఇరాన్ ప్రజలకు అగ్రరాజ్యం అండ!

వాషింగ్టన్:(ఇరాన్ ప్రజలను ఒంటరిగా చీకటిలో ఉండకుండా మేము సహాయం చేస్తామని యుఎస్ విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. ఇరానియన్ల ఇంటర్నెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి ఎగుమతిపరిమితులను సడలిస్తున్నట్లు యునైటెడ్‌స్టేట్స్ శుక్రవారం ప్రకటించింది. నిరసనకారులపై అణిచివేత నేపథ్యంలో టెహ్రాన్ ప్రభుత్వం దీనిని తీవ్రంగా అరికట్టింది. పోలీసుల కస్టడీలో ఒక మహిళ మరణించిన నేపథ్యంలో ఇరాన్‌లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరసనకారులపై హింసాత్మక అణిచివేతను ప్రపంచం చూడకుండా నిరోధించడానికి ఎక్కువ మంది జనాభాకు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది.



### ఇరానియన్లు చీకట్లో ఉండకుండా సహకరిస్తాం!

"ఈ చర్యల నేపథ్యంలో ఇరాన్ ప్రజలను ఒంటరిగా, చీకటిలో ఉంచకుండా చూసుకోవడానికి మేము సహాయం చేస్తాము" అని యుఎస్ విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. "తమ ప్రాథమిక హక్కులను గౌరవించాలని డిమాండ్ చేస్తున్న ఇరానియన్లకు అర్ధవంతమైన మద్దతును అందించడానికి ఇది ఒక నిర్దిష్టమైన చర్య." అని పేర్కొన్నారు. ఇస్లామిక్ స్కార్ఫ్ ను సక్రమంగా ధరించనందుకు అరెస్టయిన మహసా అమిని గత వారం మరణించడంతో ఇరాన్ వారంరోజులుగా నిరసనలతో హెూరెత్తింది. 22 ఏళ్ల కుర్దిష్ మహిళను అదుపులోకి తీసుకున్న తర్వాత ఆమె మూడు రోజులు కోమాలో గడిపింది.

### ఇంటర్నెట్ సేవల విస్తరణకు అనుమతి!

"ఇరానియన్లకు అందుబాటులో ఉన్న ఇంటర్నెట్ సేవల శ్రేణిని విస్తరించడానికి టెక్నాలజీ కంపెనీలను అనుమతిస్తాం"అని యుఎస్ డిప్యూటీ ట్రెజరీ సెక్రటరీ వాలీ అడెయెమో ఒక ప్రకటనలో తెలిపారు. సవరించిన ఎగుమతి లైసెన్స్ యాంటీ-వైరస్, మాల్వేర్ సాధనాలతో సహా సాఫ్ట్‌వేర్‌ల యాక్సెస్‌కు అనుమతిస్తుంది. అలాగే క్లౌడ్ కంప్యూటింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్ సేవలకు ఇరానియన్ ప్రజలకు వాస్తవ-ఆధారిత సమాచారానికి యుఎస్ మద్దతునిస్తోంది. ఇది కాలక్రమేణా ఇరాన్ ప్రభుత్వం నుండి అణచివేత ప్రయత్నాలను పరిష్కరించడానికి ఇరాన్ ప్రజలకు మరిన్ని సాధనాలను ఇస్తుంది అని స్టేట్ డిపార్ట్‌మెంట్ సీనియర్ అధికారి కాన్ఫరెన్స్ కాల్‌లో తెలిపారు.

బిలియనీర్ ఎలోన్ మస్క్ ఇరాన్‌కు సేవలను అందించడానికి తన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థకు అధికారం ఇవ్వడానికి ఎగుమతి లైసెన్స్ ను అనుమతించాలని ట్రెజరీని కోరతానని చెప్పాడు.



### ఇరాన్ బలప్రయోగంపై

# యుఎన్ చీఫ్ ఆగ్రహం

ఐక్యరాజ్యసమితి: ఇరాన్ అధ్యక్షునికి మితిమీరిన బలప్రయోగం గురించి యుఎస్ చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శాంతియుత నిరసనలు డజన్ల కొద్దీ మరణాలకు, గాయాలకు దారితీసే అధిక బలాన్ని ఉపయోగించడంతో ఎదురవుతున్న నివేదికల గురించి యుఎన్ ఆందోళన చెందుతోందని ప్రతినిధి స్టెఫాన్ డుజారిక్ విలేకరులతో అన్నారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ గురువారం న్యూయార్క్ లో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీతో సమావేశమై మానవ హక్కుల సమస్యలను లేవనెత్తారని ఐక్యరాజ్యసమితి ప్రతినిధి శుక్రవారం తెలిపారు.

"శాంతియుత నిరసనలు డజన్ల కొద్దీ మరణాలకు, గాయాలకు దారితీసే అధిక బలాన్ని ఉపయోగించడంతో ఎదురవుతున్న నివేదికల గురించి యుఎస్ ఆందోళన చెందుతోందని ప్రతినిధి స్టెఫాన్ డుజారిక్ విలేకరులతో అన్నారు. అనవసరమైన అసమాన బలాన్ని ఉపయోగించడం మానుకోవాలని మేము భద్రతా బలగాలకు పిలుపునిస్తాం, మరింత తీవ్రతరం కాకుండా ఉండటానికి సంయమనం పాటించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము" అని డుజారిక్ చెప్పారు.

# కోవిడ్ మహమ్మారి ఇంకా ముగియలేదు!

### డబ్ల్యుహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ ప్రకటన

జెనీవా: కోవిడ్ మహమ్మారి ఇంకా పూర్తిగా నిర్మూలన కాలేదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ చీఫ్ టెడ్రోస్ అధనామ్ పేర్కొన్నరు. జెనీవాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారిముగింపు ఇంకా చాలా దూరంలో ఉందని హెచ్చరించారు. మహమ్మారిని అంతం చేయడంలో ప్రపంచం అత్యుత్తమ స్థితిలో ఉంది. వారంవారీ మరణాల సంఖ్య తగ్గుతూనే ఉంది. ఇప్పుడు జనవరి 2021లో గరిష్ట స్థాయికి చేరుకున్న దానిలో కేవలం 10శాతం మాత్రమే ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది ఆరోగ్య కార్యకర్తలు, వృద్ధులతో సహా మూడింట రెండు వంతుల మంది టీకాలు వేసినట్లు టెడ్రోస్ తెలిపారు. "మేము సుదీర్ఘమైన చీకటి సొరంగంలో రెండున్నర సంవత్సరాలు గడిపాము, మరియు మేము ఆ సొరంగం చివరిలో కాంతిని చూడటం ప్రారంభించాము" అనిచెప్పాడు.కానీ కోవిడ్ అంతం ఇంకాచాలా దూరంలో ఉంది, సొరంగం ఇంకా చీకటిగానే ఉంది, మనం జాగ్రత్త తీసుకోకపోతే చాలా వైరస్ నుంచి ఇబ్బందులు తప్పవు అని అన్నారు. డబ్ల్యుహెచ్ఓ తన తాజా ఎపిడెమియోలాజికల్ అప్‌డేట్‌లో గతవారం 9,800 మరణాలు నమోదయ్యాయని, అంతకుముందు వారంతో పోలిస్తే 17శాతం తగ్గిందని పేర్కొంది. 3.2 మిలియన్ కొత్త కేసులు నమోదయ్యాయని తెలిపింది.



అనేక దేశాలు పరీక్షలను తగ్గించుకున్నందున, తక్కువ తీవ్రమైన కేసులనుగుర్తించలేకపోవచ్చు కాబట్టి నివేదించబడిన కేసుల సంఖ్య మోసపూరితమై నదని యుఎన్ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. కోవిడ్‌పై డబ్ల్యుహెచ్ఓ సాంకేతిక నాయకురాలు మరియా వాన్ కెరోవ్ విలేకరులతో మాట్లాడుతూ వైరస్ ఇప్పటికీ తీవ్రస్థాయిలో తిరుగుతోందని అన్నారు. అయినప్పటికీ వివిధ దేశాలలో పరిస్థితి మారుతూ ఉంది. కానీ వ్యాప్తిని నియంత్రించడానికి అవసరమైన సాధనాలు ప్రపంచం వద్ద ఉన్నాయని తెలిపారు."అన్ని దేశాలలో ఎమర్జెన్సీని అంతం చేయడమే మా లక్ష్యం. మేము ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు మేము దీన్ని కొనసాగిస్తాము" అని ఆమె చెప్పారు.

# జనంపై కక్ష కట్టిన జగన్‌రెడ్డి : కందుల నారాయణరెడ్డి

● మార్కాపురం కొనకనమిట్లలో బాదుడే బాదుడు



మార్కాపురం: జనంపై జగన్‌రెడ్డి కక్ష కట్టారని, కాబట్టే విపరీతమైన పన్నులు, ఛార్జీలు పెంచి దోచుకుంటున్నారని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలంలోని ఇరసలగుండం గ్రామం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం ప్రజలపై ఏ విధంగా కక్ష కట్టి ప్రజల నుండి రకరకాల పన్నుల రూపంలో దోపిడీ చేస్తున్నారో సవివరంగా వివరించారు. ఒక అవకాశం ఇవ్వండని ప్రజలను ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... జనంపై కక్ష కట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేరని, ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను, విద్యార్థులు, రైతులు ఇలా అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నాడు అధికారంలోకి రావడం అనేక వాగ్దానాలు ఇచ్చిన జగన్‌రెడ్డి... నేడు ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. మార్కాపురం జిల్లా సాధన కోసం రెండు నెలలు తెలుగుదేశం ఆధ్వర్యంలో వివిధ రకాల పోరాటం చేశామని, జిల్లాల పునర్విభజనలో మార్కాపురం జిల్లా ఇవ్వకుండా ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల వారిని మోసం చేశారని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మోరబోయిన బాబురావు, ఏ ఎమ్ సీ పొదిలి మాజీ చైర్మన్ చప్పిడి రామ లింగయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి వెంకట రామిరెడ్డి, కనకం నరసింహారావు, పొదిలి మాజీ జడ్పీటీసీ సభ్యులు కాటూరి పెదబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య,జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ ఎమ్ భాష,క్లస్టర్ ఇంచార్జి కుందూరు కాశిరెడ్డి,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మరియు గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుకదేవ్, ఎదుపాటి వెంకటనారాయణ చౌదరి, గార్లదిన్నె భాషపతి నాయుడు, బీమారెడ్డి, బాపతి కృష్ణా రెడ్డి, బరిగే బాలయ్య, చింతగుంట్ల తిరుపతయ్య,కాటూరివారిపాలెం కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆదరించండి

● కంచకర్ల శ్రీకాంత్ అభ్యర్థన



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్ శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పరిచయ సమావేశం నిర్వహించారు. రాబోవు ఎమ్మెల్సీ పట్టబద్రుల ఓట్ల నమోదు చేయించి వారితో తెలుగుదేశం అభ్యర్థికీ ఓట్లు వేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర, పార్లమెంట్, మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

తెలుగు జాతికి వన్నెతెచ్చిన ఎన్టీఆర్ పేరు హెల్త్ యూనివర్సిటీకి తొలగించడాన్ని నిరసిస్తూ మూడో రోజు టీడీపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేశారు.



సంతనూతలపాడులో

# సీఎంగా ఉండి అబద్ధాలు చెప్పడానికి సిగ్గులేదా?

● జగన్ కుప్పం పర్యటనపై మండిపడ్డ గాలి భానుప్రకాష్



నగరి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుప్పం పర్యటనపై నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ కుప్పం పర్యటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. పోలీసుల పహారా మధ్య సీఎం పర్యటన నవ్వు తెప్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రిలో ఏదో అభద్రత, అనుమానం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కుప్పం వేదికగా జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, కుప్పం అభివృద్ధి చేసింది ఎవరో అక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. కుప్పం అభివృద్ధి చంద్రబాబు హయంలో భారీగా జరిగిందన్నారు. నాడు చంద్రబాబు వేసిన రోడ్లపైనే నేడు జగన్ సభకు వెళ్తున్నాడనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. కుప్పం రోడ్ల గురించి మాట్లాడిన జగన్ రాష్ట్రంలోని ఆర్ అండ్ బీ రోడ్లు ఏవిధంగా ఉన్నాయో చూడాలన్నారు. గడిచిన మూడున్నరేళ్లలో ఒక్క కిలో మీటర్ మేర రోడ్లు వేశారా ? అని నిలదీశారు. కుప్పంలో మెడికల్ ఉందనే సంగతి జగన్‌రెడ్డికి తెలియకపోవడం బాధాకరమని ఇటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండే అర్హత లేదన్నారు. కుప్పం బ్రాంచి కెనాల్ ఆరు నెలలో పూర్తి చేస్తానన్న జగన్ ఇంత వరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్న జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హతలేదన్నారు.



పర్చూరులో అన్నకు పాలాభిషేకం



వేమూరులో టీడీపీ శ్రేణుల ఆందోళన



చీరాలలో టీడీపీ నేతల నిరసన

# నిరుద్యోగుల్ని నిండా ముంచిన జగన్‌రెడ్డి : గన్ని

● ఏలూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరుద్యోగ రణం నిరసన కార్యక్రమం



ఏలూరు: జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచేసిందని, యూడున్నరేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను అమ్ముకుంటూ యువతను మోసం చేస్తుందని టీడీపీ నేత గన్ని వీరాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరులో తెలుగుయువత చేపట్టిన నిరుద్యోగ రణం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటే.. మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది నిరుద్యోగులు, ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని అన్నారు. జగన్ విడుదల చేసిన జాబ్‌లెస్ క్యాలెండర్ రద్దు చేసి మరోసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. జగన్ తన ఎన్నికల హామీగా ఇచ్చిన డీఎస్సీని వెంటనే చేపట్టడంతో పాటు ప్రైవేటు టీచర్లకు టెట్ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా జగన్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయ వ్యూహంలో భాగంగానే ఎన్టీఆర్ వర్సిటీ పేరుమార్పు

● జగన్ నిర్ణయంపై మండిపడ్డ మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ



అరసవెల్లి: భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రుల నుండి గ్రామ సర్పంచి వరకూ రాజ్యాంగం విలువలకు లోబడి పరిపాలన చేస్తానని ప్రమాణం చేసిన తర్వాతే అధికారాలు సంక్రమిస్తాయనే కనీస పరిజ్ఞానం కూడా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి లేకపోవడం బాధాకరమని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాజరిక వ్యవస్థలో మనం లేవనే విషయాన్ని మర్చిపోతే చివరికి పరాభవమే మిగిలిపోతుందన్నారు. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ, పార్టీలు అధికారంలోకి వచ్చినా, రాక పోయినా ప్రజాస్వామ్య విలువలకి కట్టుబడి ఉండాల్సిందేనని గుర్తు చేశారు. వైద్య విశ్వవిద్యాలయం విషయంలో ఎన్టీఆర్ పేరును మార్చి వైయస్సార్ పెట్టడం పెద్ద రాజకీయ వ్యూహమని, పేరు మార్పు విషయం అంత తేలికగా జరిగేది కాదన్నారు. రాజధాని విషయంలో ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రజలను మభ్యపెట్టి వారి దృష్టిని మరల్చడానికే ఈ డ్రామాకు తెరతీశారని అన్నారు. ప్రజాస్వామ్యం అంటే పరిపాలించేవారు, పరిపాలించ బడ్డ వారు ప్రజలే కనుక ప్రజల మనోభావాలను రాజకీయ నాయకులు దెబ్బతీయకుండా ప్రజాస్వామ్య యొక్క సుందరత్వాన్ని కాపాడాలని అప్పల సూర్యనారాయణ గుర్తు చేశారు.

# వర్సిటీ పేరు మార్పు ఎన్టీఆర్‌కు జరిగిన అవమానం

● ప్రభుత్వంపై సింహాద్రి కనకాచారి మండిపాటు



విజయవాడ: హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు ఎన్టీఆర్‌కు జరిగిన అవమానమని రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని ఖండించిన ఆయన పేరు మార్పు విషయంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని.. ఆయన స్థాపించిన పార్టీలో బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని అన్నారు. నాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రైవేటు మెడికల్ కాలేజీలను అనుసంధానం చేస్తూ విజయవాడలో హెల్త్ యూనివర్సిటీని దేశంలో మొదటిగా ప్రారంభించారని, అనంతరం చంద్రబాబు ఆ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టారని కనకాచారి తెలిపారు. నాటి నుంచి ఎంతో మంది ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినా ఏనాడు ఎన్టీఆర్ పేరు తొలగించే ఆలోచన చేయలేదని, కానీ జగన్‌రెడ్డి మాత్రం తన తండ్రి పేరు యూనివర్సిటీకి పెట్టి తెలుగుజాతిని అవమానించారని అన్నారు. తుగ్లక్, సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసే విధ్వంసాలు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరుని మార్చి వైఎస్ఆర్ యూనివర్సిటీగా మార్చడం కూడా రాజశేఖర్ రెడ్డి ఆత్మ కూడా ఘోషిస్తుందన్నారు. జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వైసీపీలో ఉన్న మంత్రులు, శాసనసభ్యులు కూడా పైకి చెప్పలేక పోయినా లోలోపల మదన పడుతున్నారన్నారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని లేదంటే ఉద్యమం తప్పదని కనకాచారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శొంఠి శివరాం ప్రసాద్, బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్, మాదు శోభన్, తాడిశెట్టి వీరస్వామి, అంకెం దుర్గ అమల్ కుమార్, పామర్తి కిశోర్‌బాబు, వీరంకి కుటుంబరావు, గండికోట శ్రీనివాస్, శొంఠి నాంచారయ్య, కె.లీలా ప్రసాద్, అరెపల్లి వెంకటేశ్వరరావు, ఎన్. నాగేశ్వరరావు, సయ్యద్ ఖలీల్, గోగినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు భవిత కావాలంటే జగన్ దిగిపోవాలి: పుత్తా ఎల్లారెడ్డి

● కడపలో విద్యా ఆగ్రహ దీక్ష



కడప: యువతకు భవిత కావాలంటే జగన్ దిగిపోవాలని, ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయగలిగిన సత్తా ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని కడప జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం కడపలోని కలెక్టర్ కార్యాలయం వద్ద తెలుగునాడు విద్యార్థి విభాగం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా ఆగ్రహ దీక్షలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పుత్తా ఎల్లారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి, యువతకు భవిత కావాలంటే జగన్ దిగిపోవాలి అన్నారు. జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియింబర్స్మెంట్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ విద్యార్థులకు 30% మేనేజ్‌మెంట్ కోటా రద్దు చేయడంతో పాటు 100% ఫీజు రియింబర్స్‌మెంట్ వర్తింపజేయాలన్నారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థను పునరుద్ధరించి పేదలకు ఉచిత విద్యను అందించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి పూర్తిస్థాయిలో అందించాలన్నారు. పాఠశాలల విలీన ప్రక్రియ సంబంధించిన జీవోలు 84, 85,117,128 తక్షణమే రద్దు చేయడం, సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన మెనూ అమలతో పాటు మెస్ ఛార్జీలు మరియు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని పుత్తా ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లాలోని టిడిపి రాష్ట్ర పార్లమెంట్ కమిటీ నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు, తెలుగుయువత నాయకులు, ఐటీడీపి నాయకులు శైలు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

● విద్యా ఆగ్రహ దీక్షకు మద్దతు పలికిన దేవగుడి భూపేష్‌రెడ్డి



కడప: జాబ్ ఎక్కడ జగన్ రెడ్డి అనే నినాదం కడప కలెక్టరేట్ వద్ద దద్దరిల్లింది. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా ఆగ్రహ దీక్షకు జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో 2.50 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకోలేదన్నారు. గ్రూప్ 1,2 ఖాళీలను భర్తీ చేస్తామని, మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చి వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నిరుద్యోగులకు కల్లబొల్లి కబుర్లు చెప్పింది చాలు

● ఏలూరులో నిరుద్యోగరణం పోరాట యాత్ర

● జగన్‌రెడ్డిపై మండిపడ్డ తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు



ఏలూరు: అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మాటతప్పి మడమతిప్పారని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏలూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరుద్యోగరణం పోరాట యాత్ర చేపట్టారు. అనంతరం శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక జాబ్‌లెస్ క్యాలెండర్‌తో నిరుద్యోగుల్ని జగన్‌రెడ్డి నిలువునా మోసం చేశారని, ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మూడేళ్లకు 10,143 ఉద్యోగాలతో జాబ్ లెస్ క్యాలండర్‌ను విడుదల చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ లెస్ క్యాలెండర్‌తో నిరుద్యోగులు తీవ్ర నిరాశ, నిస్పృహల్లోకి వెళ్లారని తెలిపారు. 1994 -2004 మధ్య మరియు 2014-19 చంద్రబాబు పరిపాలనలో 7డీస్సీలు నిర్వహించి మొత్తం లక్షా 70వేల నియామకాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. ఇందులో రిజర్వేషన్ ద్వారా బీసీ,ఎస్సీ,ఎస్టీ యువత భారీగా ఉద్యోగాలు పొందారని, కానీ ప్రతి ఏటా మెగాడీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి మూడున్నరేళ్లయినా కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలున్నాయన్న ఆయన... డీఎస్సీ నిర్వహించక పోవటం అంటే సామాజిక న్యాయాన్ని మంట గలపడమేనన్నారు. జాబ్‌లెస్ క్యాలెండర్‌ను రద్దు చేసి జాబ్ క్యాలెండర్ మరోసారి విడుదల చేయాలని శ్రీరామ్ చినబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని విరాంజనేయులు, ఏలూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి బాబు, ఏలూరు పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు రెడ్డి సూర్యచంద్రరావు, ఏలూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాత యశ్వంత్, ఏలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ బడేటి చంటి, పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బొరగం శ్రీనివాస్, నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యుద్ధరబోయిన వెంకటేశ్వరరావు, కైకలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ జయ మంగళ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు వైఎస్‌కు పోలిక పెట్టడం దిక్కుమాలిన చర్య

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి



ఖాజీపేట: మకుటం లేని మహారాజు డాక్టర్ నందమూరి తారకరామారావుకు అవినీతి రారాజు వైఎస్‌కు పోలిక పెట్టడం దిక్కుమాలిన చర్య అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగువారి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన యుగ పురుషుడు, సంక్షేమ పథకాలకు ఆద్యుడు, రాజకీయాల్లో దశ, దిశ మార్చిన యోగి, రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించి గొప్ప వ్యక్తి, తెలుగు వారి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌కు మించిన నటుడు, రాజకీయ వేత్త, సంఘుసంస్కర్త భారత దేశ చరిత్రలో ఎవరూ లేరన్నారు. వైయస్సార్ డాక్టర్ కాబట్టి డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ని వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మార్చామనడం ప్రపంచంలో ఎనిమిదో వింతని, ఇలా మాట్లాడటం వారి మూర్ఖత్వం కాక మరేమిటని ఆయన నిలదీశారు. ఎన్టీఆర్ మా దేవుడని కీర్తిస్తూ, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులపై ప్రేమను ఒలకబోస్తూ, నటిస్తూ నారా చంద్రబాబు నాయుడిపై అవాకులు, చవాకులు పేల్చుతూ మహానటులుగా చలామణి అయ్యే గుంట నక్కలు, గోడ మీద పిల్లులైన గుడివాడ శాసనసభ్యుడు కొడాలి (గుట్కా) నాని, దుష్టశక్తి లక్ష్మీపార్వతిలు ఎన్టీఆర్‌కు అవమానం జరిగినప్పుడు ఏమయ్యారని? కలుగుల్లో దాక్కున్నారా? దేశం విడిచి పారిపోయారా? అని సూటిగా ప్రశ్నించారు. జగన్ అండ్ కో గ్లోబెల్స్ తాతలుగా చరిత్రలో నిలిచిపోయారని ఆయన విమర్శించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును యధాతథంగా ఉంచుకోకపోతే జగన్ చరిత్రహీనులుగా మిగిలిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరులో తాళ్ళపాక రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన



నెల్లూరు: తెలుగు జాతికి వన్నెతెచ్చిన ఎన్టీఆర్ పేరు హెల్త్ యూనివర్సిటీకి తొలగించడాన్ని నిరసిస్తూ నెల్లూరులో టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు తాళ్ళపాక రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోలింగ్ బూత్ కమిటి సభ్యుల పాత్ర కీలకం

● మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల సమావేశం



మార్కాపురం: పోలింగ్ బూత్ కమిటి సభ్యుల పాత్ర ఎన్నికల్లో కీలకమైనదని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. మార్కాపురం మండలం పెద్ద యాచవరంలో బూత్ కమిటీ సభ్యులతో శుక్రవారం ఆయన ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అదేవిధంగా బూత్ కమిటీ సభ్యులు ఓటర్ లిస్ట్‌ను సమగ్రంగా చూసి అక్రమంగా తొలిగించిన ఓట్లను తిరిగి నమోదు చేసే విధంగా పనిచేయాలన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో వేల ఓట్లను తొలగించారని వాటిని మరలా నమోదు చేయడం దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టాలన్నారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎప్పటికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లక్ష్మి నారాయణ, బొగ్గు శేఖర్‌రెడ్డి, గ్రామ తెలుగుదేశం నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్చడం బాధాకరం



టీ నర్సాపురం: వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం బాధాకరమని మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావుగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును తొలగించడాన్ని ఖండిస్తూ స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, జడ్పిటిసి నల్లూరి చలపతిరావు, సత్యనారాయణ, ఆచంట సూర్యనారాయణ, బొర్రంపాలెం తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు గండబోయిన వెంకటరావు, నిమ్మల శ్రీను, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్పుడి వెంకటేశ్వరరావు, అధ్యక్షులు పెద్దిన సురేష్, మండల మాజీ అధ్యక్షులు పెద్దిన సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు రాష్ట్రమని మాధవరావు, కొల్లి రమేష్, మద్దిపాటి దుర్గారావు, గ్రామ కార్యదర్శులు పేరు బోయిన సూరిబాబు, సి నాయకులు పాపాచార్యుల వీరేశలింగం, ఇండియాల ప్రసాదు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు యదాతథంగా కొనసాగించాలి

● శింగనమలలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన శ్రేణులు



శింగనమల: ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చడంపై అనంతపురం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ బీసీసెల్ అధ్యక్షులు అవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీ నరసింహులు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ముందు ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలను సమర్పించి విగ్రహం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, సింగనమల దినభ్యకమిటీ సభ్యులు ముంటీమడుగుకేశవరెడ్డి, మరియు /ఆలంనరసనాయుడు, రామలింగారెడ్డి మాజీ మేయర్ స్వరూప, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీధర్ అధికార ప్రతినిధి గంజే నాగరాజు, గాండ్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్ విశాలాక్షి, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి టి. స్వప్న, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధికార ప్రతినిధి సరిపోటి రమణ, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారుతి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను నిండా ముంచిన జగన్‌రెడ్డి

● విద్యా ఆగ్రహ దీక్షకు ఆర్. శ్రీనివాసరెడ్డి మద్దతు



కడప: జగన్మోహన్‌రెడ్డి యువతకు లక్షల ఉద్యోగాలు ఇస్తామని పాదయాత్రలో హామీలు ఇచ్చి... పరిపాలనలోకి వచ్చాక వాటిని విస్మరించారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్ద చేపడుతున్న విద్యా ఆగ్రహ దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఎలిమెంటరీ స్కూల్ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థను జగన్ ప్రభుత్వం సర్వ నాశనం చేసిందంటూ ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జీవో నెం 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్‌మెంట్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. మెగా డిఎస్సి నోటిఫికేషన్లు తక్షణమే విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులకు భర్తీ చేయాలన్నారు. నాడు నేడు కింద వేల కోట్లు ఖర్చు చేసి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను హైస్కూల్లో కలపడం దేనికోసం అంటూ ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దానికి సంబంధించిన జిఓలు 84,85,117,128 తక్షణమే రద్దు చేసి.. పాఠశాలలు విలీన ప్రక్రియను ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి అమ్మ ఒడి ఇస్తామని ఇంటిలో ఒకరికే అమ్మఒడి ఇచ్చారని, దానిలో కూడా ప్రభుత్వం కోతలు విధిస్తుందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ సరిగా ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని ఆర్.శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పత్తికొండలో ఆర్.టి.ఎస్ సమావేశం

● పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పలువురు నేతలు




పత్తికొండ: పత్తికొండ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ కె.ఇ. శ్యామ్‌బాబు అధ్యక్షతన పత్తికొండ నియోజకవర్గం ఆర్.టి.ఎస్ సమావేశం పత్తికొండ నియోజ కవర్గం పార్టీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కర్నూలు, నంద్యాల పార్లమెంట్ పార్టీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం ప్రభాకర చౌదరి, కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం పార్టీ పరిశీలకులు వెంకట శివుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గపు చర్య

● టీఎన్ఎస్ఎఫ్ నేతల ఆధ్వర్యంలో నిరసన



అనంతపురం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని ఖండిస్తూ అనంతపురంలో టీఎన్ఎస్ఎఫ్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక టవర్ క్లాక్ వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టిన వారు హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయడం చేతగాక వ్యక్తులు, వ్యవస్థల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తోందని మండిపడ్డారు. వైద్య విద్యకు ఒక ప్రత్యేకత గుర్తింపు ఉండాలనే లక్ష్యంతో ఆనాడు ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య యూనివర్సిటీ స్థాపిస్తే దానికి చంద్రబాబు ఎన్టీఆర్ పేరు పెట్టారని ఇప్పుడు ఆ పేరును తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడం దుర్మార్గమన్నారు. జగన్‌కు చేతనైతే మరో కొత్త యూనివర్సిటీ కట్టి దానికి ఆయన తండ్రి పేరు పెట్టుకుంటే మంచిదని అలా కాకుండా ఎవరికో పుట్టిన బిడ్డను తన బిడ్డగా చెప్పుకోవడం జగన్‌రెడ్డికే చెల్లిందన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగానే పేరును కొనసాగించాలని టీఎన్ఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేసేందుకు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు ధనుంజయనాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీనరసింహ, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బాల లోకేష్ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు గుర్రం కిరణ్, భార్గవ్, సునీల్ మురళి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతులకు ఏ ప్రమాదం జరిగినా జగన్‌దే బాధ్యత



మచిలీపట్నం: అమరావతి రైతుల మహాపాదయాత్రకు మంచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు మద్దతు పలికారు. ఈమేరకు రైతులతో కలిసి పాదయాత్రలో పాల్గొనానరు. పాదయాత్ర చేస్తున్న రైతులకు దారిపొడువునా రైతులు, ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ నేతలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. పరాన్న జీవులుగా మంత్రులు... జగన్ ఏం చెప్పినా తానా అంటున్నారన్నారు. ఉమ్మారెడ్డి నాడు మ్యానిఫెస్టోలో కూడా రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు జగన్ మాట తప్పి మోసం చేస్తే... అడగలేక పోతున్నారని అన్నారు. పెడన, గుడివాడ నియోజకవర్గాల్లో పాదయాత్రపై దాడికి కుట్ర చేశారనే సమాచారం ఉందని... ఈ విషయం పాదయాత్రకు సంఘీభావంగా వచ్చే స్థానిక ప్రజలే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని కొనకళ్ల నారాయణరావు తెలిపారు. రైతులకు ఏ ప్రమాదం జరిగినా జగన్ దే బాధ్యత అని రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఉత్తర్వులతో చేపట్టిన యాత్రకు రాష్ట్ర పోలీసులు పూర్తిగా సహకరించాలని ఎటువంటి గొడవలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పు చేతగానితనం



నెల్లూరు: ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పు వైసీపీ దుర్మార్గపు చర్య అని టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డా॥ జెడ్ శివప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం చేతగాక ఉన్న పేర్ల తొలగించి జగన్ తండ్రి పేరు పెట్టుకున్నంత మాత్రనా అభివృద్ధి జరిగినట్లేనా? వెంటనే ఎన్టీఆర్ పేరు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ పేరు మార్పు తగదు

- గుంటూరు టీడీపీ నేతల ఆందోళన



**గుంటూరు:** ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పును నిరసిస్తూ గుంటూరులోని సాయిబాబా మెయిన్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ జీవో కాపీలను తగలబెట్టారు. విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు మార్చడం తగదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, మన్నవ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో చర్చ జరగాలి



**నూజివీడు:** మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా శనివారం నూజివీడు పట్టణం 21వ వార్డు హాజరయ్యపేటలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించారు. అనంతరం జగన్‌రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మండ శ్రీనివాసరావు, 21వ వార్డ్ అధ్యక్షులు ముళ్ళపూడి రామారావు, ధార అరుణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, రాష్ట్ర బిసి సెల్ నాయకులు తలపంటి రాజశేకర్, కౌన్సిలర్లు వేమూరి కృష్ణ రావు, యార్లగడ్డ ప్రసాద్, దాసరి స్వామి, టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు తిరుమల శెట్టి ప్రదీప్ కుమార్ (పాల నాని), మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, చీపు రాంప్రసాద్, దుబ్బిరెడ్డి వెంకటరావు, వేమారెడ్డి రామరాజు, రాయి రంగారావు, దారుగ జగదీష్, షేక్ మునాఫ్, సాదం ఏడుకొండలు, తురక మాణిక్యాలరావు, షేక్ జిలాని, కాటూరి దుర్గ ప్రసాద్, పెనుముచ్చు చరణ్, నున్న ప్రసాద్, బుద్ధా రాజు, దుర్గారావు, ప్రసాద్, ప్రభాష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో దళితులపై దాడులు అధికమయ్యాయి

- చంద్రదండు ప్రకాష్ ఆగ్రహం



**శింగనమల:** రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు అధికమయ్యాయని, అగ్రకులాల దురహంకారానికి ఎంతో మంది దళితులు అన్యాయం అయిపోతున్నారని రాష్ట్ర మాంస అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పుట్లూరు మండలంలో దళితులపై జరిగిన దాడిని ఖండిస్తూ తాడిపత్రి డీఎస్పీకి ఆయన వినతిపత్రం అందజేశారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 4 తేదీన పుట్లూరు గ్రామంలో కొంతమంది వైసిపి నాయకులు రాజకీయ కక్షతో చదువుకునే విద్యార్థులను, దళిత నాయకుడు రామాంజనేయులపై దాడికి పాల్పడి తిరిగి వారిపైనే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారని ఇది చాలా దురదృష్టకరమన్నారు. ఈ విషయంలో స్థానిక పోలీసులు సైతం వైసీపీ నాయకులకు సహకరిస్తూ కేసును నీరుగార్చుతున్నారని అన్నారు. దళితులుగా బీసీలుగా పుట్టడమే నేరమా ఇచ్చిన ఫిర్యాదులను విచారించి అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తుల మీద కఠినమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళా నాయకురాలు వరలక్ష్మి, చాకలి గురుమూర్తి, పవన్ మాదిగ, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లోటస్ పాండ్‌కి నీ తండ్రి పేరు ఎందుకు పట్టలేదు?

- జగన్‌ను నిలదీసిన దేవినేని ఉమామహేశ్వరరావు



**మైలవరం:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. నందిగామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకుడు వడ్డేల్లి సాంబశివరావు చేపట్టిన 24 గంటల నిరాహార దీక్ష విరమణ కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలు మరియు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావుకి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్‌కు ఎన్టీఆరే సాటి మరెవ్వరూ లేరు. ఎన్టీఆర్ పేరు తీసే అర్హత నీకెక్కడిది వైయస్ జగన్ అంటూ ప్రశ్నించారు. ఈ దేశంలో పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని విప్లవాత్మక మార్పులతో ఉమ్మడి రాష్ట్రంలో వైద్య విద్యను ముందుకు తీసుకువెళ్ళిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. హైదరాబాదులో ఉన్న నీ లోటస్ పాండ్‌కి నీ తండ్రి పేరు ఎందుకు పెట్టలేదు? భారతి సిమెంట్స్, సాక్షి టీవీ, చందూర్ పవర్‌లకు వైఎస్ పేరు ఎందుకు పెట్టలేదు? అని ప్రశ్నించారు. తండ్రి అధికార అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు దోచుకుని 16 సిబిఐ, ఈడి కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్... వర్సిటీకి పేరు మార్చిన విషయం ఛాన్సలర్‌కి కూడా తెలియకపోవడం బాధాకరమన్నారు. ప్రజా ఉద్యమాలతో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు పెట్టేలా చేస్తామని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

# తెలుగుయువత ర్యాలీకి జయమంగళ మద్దతు



**కైకలూరు:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాదిలేక, చదివిన చదువులకు ఉపాదిలేక ఇబ్బందికి వడుతున్నారని వారికి భరోసా కల్పించేలా తెలుగుయువత ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగరణం నిరసన యాత్రకు కైకలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ సంఘీభావం తెలిపారు. ఏలూరులోని పాత బస్‌స్టాండ్ నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు చేపట్టి తెలుగుయువ నిరసన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెన్మెత్స త్రినాధ రాజు, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి, జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్క పూర్ణచంద్రరావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దావు నాగరాజు, మండలపార్టీ ప్రధానకార్యదర్శి పి రాధాకృష్ణ, బి.కె.ఎం నాని, ఎర్రా రాంబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి ఈదా వెంకటస్వామి, నియోజకవర్గ బిసి సెల్ ఉపాధ్యక్షులు పట్నాల కొండా ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు అసాని ఖాన్, ప్రధానకార్యదర్శి కనిశెట్టి శ్యాము, కంచర్ల రామకృష్ణ, తలారి రాజేష్, రాయినూతల సునీల్, అబ్దుల్ బాబా, పోకల మహేష్, వేగిరెడ్డి రవికుమార్, బురఖా సునీల్, మీగడ శివ, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గం



● ఇచ్ఛాపురంలో జీవో కాపీలను దగ్ధం చేసిన టీడీపీ శ్రేణులు

ఇచ్ఛాపురం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై ఏపీ వ్యాప్తంగా టీడీపీ నేతలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును.. 'వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ'గా మార్చడంపై శుక్రవారం ఇచ్ఛాపురంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీలను తగలబెట్టారు. వర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ 1986కు పూర్వం ఆంధ్రప్రదేశ్‌లో హెల్త్ యూనివర్సిటీ అనే కాన్సెప్ట్ లేదన్నారు. మెడికల్ కాలేజీలు యూనివర్సిటీలకు అనుసంధానంగా ఉండేవని తెలిపారు. రాష్ట్రంలో హెల్త్ ఎడ్యుకేషన్ బాగుపరచాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారకరామారావు మదిలోని ఆలోచనకి వాస్తవ రూపమే హెల్త్ యూనివర్సిటీ అని వారు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ మరణం తరువాత 1998 ఆయన ఆలోచనకు ప్రతి రూపమైన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా అప్పటి ప్రభుత్వం పేరు పెట్టిందని గుర్తుచేశారు. 1986లో విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీని స్టేట్ గవర్నమెంట్ తీసుకొని హెల్త్ యూనివర్సిటీగా మార్చటం జరిగిందని తెలిపారు. హెల్త్ యూనివర్సిటీకి రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ పేరును కొనసాగించడం వంద శాతం కరెక్ట్ అని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ అరాచకాలు మితిమీరిపోతున్నాయి: బడేటి చంటి

● ఏలూరులో ప్రజాచైతన్య యాత్ర



ఏలూరు: రాష్ట్రంలో వై.సి.పి ప్రభుత్వ అరాచకాలు మితిమీరిపోతున్నాయని, వాటికి జగన్మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఆయన ప్రజా చైతన్యం పేరుతో చేపట్టిన పాదయాత్ర శుక్రవారం 40వ డివిజన్ చేపలతూము సెంటర్ నుంచి ప్రారంభించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించటంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను బడేటి చంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకవైపు టీడీపీ చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమానికి విశేష ప్రజాదరణ లభిస్తుండడం, మరోవైపు వైసీపీ చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను మహిళలు దుమ్మెత్తిపోస్తుండడంతో ఓర్వలేక ముఖ్యమంత్రి బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ గుండాలు, రౌడిమూకలు చేస్తున్న అరాచకాలను ప్రోత్సహించేలా సి.ఎం వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. టీడీపీ ప్రభుత్వం పండుగుల సమయంలో అందజేసిన వివిధ తోఫాలను ఎందుకు ఆపివేసారో ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని బడేటి చంటి నిలదీశారు. చంద్రబాబు తప్ప తమ బతుకులను బాగు చేసేవారు ఎవరూ లేరని ప్రజలు గుర్తించారని, సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని బడేటి చంటి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బౌరోతు బాలాజీ, డివిజన్ ఇన్‌ఛార్జ్ బోరా ప్రసాద్, గుండాల దుర్గారావు, ఆకుల రంగారావు, శేషపు వెంకటేశ్వరరావు, గొంతు చిన్న, చిప్పాడ ఆనంద్, పిన్నింటి మహేష్, భీమవరపు పాపారావు, లొట్టి రమేష్, చల్లా పెద్దోడు తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలిచిన పల్లె రఘునాథరెడ్డి



పుట్టపర్తి: పలు పేద కుటుంబాలకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అండగా నిలిచారు. ఈ మేరకు ఆయన తన సొంత నిధులు రూ. 45 వేలు పంపిణీ చేశారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏనుములపల్లి నందు పర్యటించారు. ఈ సందర్భంగా ఇబ్బందుల్లో ఉన్న పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. తొలుత ఎస్సి కాలనికి చెందిన గంగాద్రి మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. టీడీపీ ఉండగా ఉంటుందన్నారు. అనంతరం వారికి ఆర్థికసాయం అందించారు. అనారోగ్యంతో ఉన్న సాయిలీలను పరామర్శించి ఆరోగ్య స్థితిని తెలుసుకొన్నారు. ఇటీవల ఆక్సిడెంట్ అయిన జయరామిరెడ్డిని పరామర్శించి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. వైద్య సహాయం నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. దొమ్మరి కిష్టప్ప చనిపోయిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. దొమ్మిరిల్లు రాజు మరణించిన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయం చేశారు. ధైర్యంగా ఉండాలని. అండగా ఉంటామని భరోసా కల్పించారు.

### జగన్ దిష్టి బొమ్మ దగ్ధం

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేస్తూ వైసీపీ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో పుట్టపర్తిలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుమహిళలు పెద్ద ఎత్తున పాలాభిషేకం చేశారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో అప్రజాస్వామ్యక చర్యలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వం



మాచర్ల: ఓటమి భయంతో నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ఓటర్ల లిస్టులో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించటం, దొంగ ఓట్లు నమోదు చేయటం, జంబ్లింగ్ చేయటం లాంటి చర్యలకు పూనుకుంటుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సర్వేల్లో తెలుగుదేశం పార్టీకి అనుకూల పవనాలు వీస్తుండటంతో వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా ఓటర్లను ప్రభుత్వ పథకాల పేరుతో బెదిరిస్తూ ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయటమే అని అభివర్ణించారు. గ్రామ వాలంటీర్ల సహాయంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పుతున్నారని కావున ప్రజలు అందరూ గమనించి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం పేరుతో వాలంటీర్లకు ఎవరు కూడా ఆ వివరాలు ఇవ్వొద్దని, అలాగే ఎన్నికలసంఘం ఆదేశాల ప్రకారం వాలంటీర్లు ఎవరూ కూడా ఎన్నికల విధుల్లో పాల్గొనరాదని తెలిపారు. ప్రజలందరూ కూడా ఎప్పటికప్పుడు తమ ఓటుకార్డు వివరాలు సరిచూసుకుంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని బలవంతపు ఏకగ్రీవాలకు పాల్పడిన సంఘటనలు అందరికీ తెలిసిన విషయమే. నియోజకవర్గంలో పోలీసు యంత్రాంగం కూడా సంయమనం పాటించాలని అనవసరంగా మా పార్టీ నాయకులు కార్యకర్తలను అక్రమ కేసులతో వేధిస్తూ అధికార పార్టీకి ఊడిగం చేయొద్దని అవసరం అయితే మీ మీద ప్రవేట్ కేసులు వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవటానికి కూడా వెనుకాడం అని తెలియజేశారు. ఎవరూ ఎన్ని కుట్రలు,కుతంత్రాలు పన్నినా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు అఖండ విజయంతో గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారని బ్రహ్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బలి

● కనిగిరిలో ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో బాదుడే బాదుడు



కనిగిరి: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితులు లేవని, నిత్యావసరాలతో పాటు విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు భారీగా పెంచారని, మరోవైపు చిత్రమైన పన్నులతో ప్రజల్ని పీక్కుతింటున్నారని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలోని హెచ్.ఎమ్ పాడు మండలం నందనవనంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తెలిపేలా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. పెంచిన ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కావేటీ శేషయ్య, గ్రామ పంచాయతీ ఇన్‌ఛార్జ్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతి రెడ్డి, రఘునాథ కాశిరెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మరియు నందనవనం మాజీ ఎమ్‌పీటీసీ పెన్నా గురవయ్య, పెంచికల రామకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత మువ్వ రంగ సాయి యాదవ్, చీకటి వెంకట సుబ్బయ్య మండల పార్టీ నాయకులు ఆర్‌టీఆర్ మండల యువత తాతి రెడ్డి వీర నారాయణ రెడ్డి, శ్యామల వెంకటేశ్వర్లు, మురహరి నరసయ్య, కోటపాటి శేషయ్య గాయం కృష్ణా రెడ్డి,గంగిరెడ్డి రమేష్ రెడ్డి,కూడలి దశరథ,గోపాల్ రెడ్డి,కూరకు బాల నారాయణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి రైతుల యాత్ర జయప్రదం చేయండి

● భోజన, వసతి ఏర్పాట్లును పరిశీలించిన చింతమనేని, రావి



గుడివాడ: అమరావతి రైతుల మహా పాదయాత్ర ఉమ్మడి కృష్ణా జిల్లాలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా రైతులకు అందించే భోజనం, వసతి ఏర్పాట్లను దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు పరిశీలించారు. పాదయాత్ర చేపట్టిన రైతులకు తాము పూర్తి మద్దతిస్తున్నామని, అమరావతి రైతుల ఆందోళన వ్యక్తం చేస్తూ చేపట్టిన యాత్ర విజయంవతం కావాలని వారు ఆకాంక్షించారు.

## పామూరులో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



పామూరు : కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి అదేశాల మేరకు రావిగుంటపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొల్లా మాల్యాద్రి చౌదరి, మోరుబోయిన హుస్సేనరావు యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచర్ల శ్రీను, కార్యదర్శి చెన్నూబోయిన లక్ష్మీ నారాయణ, గుర్రంకొండ వెంకట్రావు, శ్యాంసన్, రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు మోరబోయిన గంగురాజు యాదవ్, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, యారవ ప్రసాద్ రెడ్డి, యస్.డి అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, గోళ్ళ వీరబాబు, దేవరపు మాల్యాద్రి, ఇల్లూరి కోదండరామ్‌రెడ్డి, పోకా నాయుడు, మహేష్ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోన్‌లో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

● ప్రభుత్వంపై సుబ్బారెడ్డి ఆగ్రహం



డోన్: వైసిపి ప్రభుత్వంలో జీవించడవే కష్టంగా మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులకు గురైవుతున్నారని డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు డోన్ పట్టణంలోని 3వ వార్డులో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ... డోన్ నియోజకవర్గంలో భూ అక్రమాలే లక్ష్యంగా వైసిపి నాయకులు వ్యవహరిస్తూ... ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని అన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం ప్రజలపై నిత్యావసర ధరలను పెంచి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. జగన్ రెడ్డి హెల్త్ యూనివర్సిటీలను నిర్మించలేక ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరును మార్చి వైయస్సార్ పేరు పెట్టడం దారుణమని డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. వ్యక్తుల పేర్లను మార్చగలరు గాని చరిత్రను కాదని అన్నారు. 25 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎన్టీఆర్ పేరును ఉన్నపలంగా ఎందుకు మార్చవలసి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఎంత మంది ముఖ్యమంత్రులు మారిన పేరును మార్పు చేయలేదని అన్నారు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు హేయమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుదిబండలా మారిన జగన్‌రెడ్డి పాలన

● అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



అనపర్తి: జగన్‌రెడ్డి పాలన పేదలకు గుదిబండలా మారిందని అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మరోవైపు చిరుజల్లులు పడుతున్నప్పటికి రామకృష్ణారెడ్డి నిరసన పాదయాత్ర కొన సాగించారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామచంద్రపురంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి కాశీ, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, అన్నవరం దేవస్థానం మాజీ మెంబర్ దేవాదనరెడ్డి, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు బాబురావు, మాజీ ఎంపీటీసీ ఓగిరెడ్డి రాధ, గ్రామ శాఖ అధ్యక్షులు తాతారెడ్డి, గంగిరెడ్డి, వెంకటరెడ్డి, చిన్నబ్బు, కామయ్య, పెద్దబ్బాయి, శ్రీను, శేఖర్, మోహన్, రాజేష్, నాగిరెడ్డి, సాయిరామరెడ్డి, సుబ్బారావు, సత్యనారాయణరెడ్డి, సత్తిరెడ్డి, బామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాబోయే కాలంలో వచ్చే మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్న వైసీపీ సర్కారు... భవిష్యత్తు 'గ్రాంటు'నూ ముందే మింగేస్తోంది. ఐదేళ్లలో అందాల్సిన రెవెన్యూ గ్రాంటు లోటును మూడేళ్లకే సర్దేసింది!

అప్పుల రాష్ట్రం

ఆకలి రాజ్యం!

భవిష్యత్తు సొమ్ములూ ముందుగానే మింగుడు

ఐదేళ్ల రెవెన్యూ లోటు గ్రాంటు మూడేళ్లకే సరి

# మీరు చేసిన లక్షల కోట్లఅప్పులకి ఎవరి పేరు పెట్టాలి?

